


# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 215

గురువారం | 4 జూలై 2024 | విజయవాడ

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, జ్యేష్ఠ మాసం త్రయోదశి ఉ.5.39, మృగశిర తె.4.09, వర్జ్యం ఉ.10.01 నుంచి 11.35 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.56 నుంచి 10.48 వరకు తిరిగి మ.3.07 నుంచి 3.590 వరకు

## మణిపూర్‌పై రాజకీయాలు

# ఆపండి

## విపక్షాలపై ప్రధాని మోడీ ధ్వజం

● హింసాత్మక ఘటనలు తగ్గుముఖం పట్టాయి ● కాంగ్రెస్ హయాంలో మణిపూర్‌లో 10 సార్లు రాష్ట్రపతి పాలన ● రిమోట్ ప్రభుత్వాన్ని నడపడం కాంగ్రెస్‌కు అలవాటు ● దేశ ప్రజలు మమ్మల్ని పెద్దమనసుతో ఆశీర్వదించారు ● రాబోయే ఐదేళ్లలో మరిన్ని నిర్ణయాలు మరింత అభివృద్ధి ● రాజ్యసభలో ప్రధాని మోడీ




మణిపుర్ అంశం ( పై పార్లమెంట్‌లో చర్చ జరపాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తోన్న వేళ ప్రధానమంత్రి నరేంద్రమోదీ దీనిపై స్పందించారు. ఆ ఈశాన్య రాష్ట్రంలో శాంతి స్థాపనకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. దీనిపై రాజకీయాలు చేయొద్దంటూ విపక్షాలకు హితవు పలికారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మోదీ రాజ్యసభలో సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా మణిపుర్ అంశాన్ని ప్రస్తావించారు.మణిపుర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు మా ప్రభుత్వం అన్నివిధాలా ప్రయత్నాలు చేస్తోంది. అక్కడ జరిగిన అల్లర్లపై ఇప్పటివరకు 11,000 ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. 500 మందికి పైగా ఆందోళనకారులను అరెస్టు చేశారు.

## అమరావతికి

# జగన్ ద్రోహి

● అమరావతి ప్రజా రాజధాని ఉపాధి కల్పన, సంపద సృష్టి, పేదరిక నిర్మూలనకు కేంద్రం ● విధ్వంస పాలనకు జగన్ ఒక కేస్ స్టడీ ● తెలంగాణకు హైదరాబాద్‌లాగా... ఏపీకి అమరావతి సంపద కేంద్రం అయ్యేది ● ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేరుస్తాం...రాజధానిని పునర్నిర్మిస్తాం ● రాజధాని అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు నాయుడు



2 లో

## మళ్లీ పట్టిసీమ నుంచి నీళ్లు

● కృష్ణా డెల్టా రైతుల్లో హర్షాతిరేకాలు ● బహుళార్థక సాధక ప్రాజెక్ట్ పోలవరం పనులు నత్తనడక ● దశాబ్దాల కిందట పూర్తికావాల్సిన ప్రాజెక్టుకు అనేక అడ్డంకులు ● గత ప్రభుత్వం పట్టిసీమ ఎత్తిపోతల పథకంపై శీతకన్ను ● పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా గోదావరి జలాల తరలింపు ● ఒకే రోజు నాలుగు పథకాల ద్వారా నీటి విడుదల



## ఖరీఫ్, సాగునీటి విడుదలపై ఏపీ సీఎం రివ్యూ

● వ్యవసాయం, జలవనరుల శాఖలపై సీఎం సమీక్ష ● సాగునీటి విడుదల షెడ్యూల్‌ను ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు ● ప్రభుత్వ సాయం, సబ్సిడీలతో రైతుల సాగు ఖర్చులు తగ్గించాలి ● రైతులకు మళ్లీ పాత పంటల భీమా విధానం తీసుకువస్తాం : ఏపీ సీఎం చంద్రబాబు



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 6 గ్యారంటీలు

# ఎప్పటికి పూర్తి?



● కాంగ్రెస్ పార్టీకి మేనిఫెస్టో మీద గౌరవం లేదు ● అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిన సమస్యలు పరిష్కారం కాలేదు ● 30 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు ఎప్పుడు పూర్తి చేస్తారు ● ప్రకటించిన కొత్త వ్యవసాయ విధానం ఎప్పుడు అమలు చేస్తారు

## ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ

● హైకమాండ్ పెద్దలతో సీఎం రేవంత్ భేటీ! ● పీసీసీ చీఫ్ ఎంపిక, మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ పెద్దలకు వివరణలు ● కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌తో మంతనాలు ● సీసీ చీఫ్ రేసులో మధుయాష్కీ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్ పేర్లు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో బిజీగా ఉన్నారు. టీపీసీసీ చీఫ్ ఎంపిక, మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ పెద్దలకు వివరించేందుకు మరోసారి ఆయన ఢిల్లీ వెళ్లారు. సాయంత్రం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు.



3 లో

## సరికొత్త గరిష్ఠాలకు

# సూచీలు



5 లో

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి సరికొత్త రికార్డులను తిరగరాశాయి. సెన్సెక్స్ తొలిసారి 80వేల మార్కును అందుకుంది. ఇంట్రాడేలో 80,074 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాలను తాకి కాస్త క్షీణించి 80వేల మార్కు దిగువన ముగిసింది. నిఫ్టీ సైతం 24,307 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్ఠాలను నమోదు చేసింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ బ్యాంకు షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు ప్రధానంగా కలిసొచ్చింది.

## అంతా ఇంతే!




ఇక పరదాలు.
ప్రత్యేక విమానాలుండవ్

## ఉప్పాడ సముద్రపు కోత సమస్యకు

# పరిష్కారం చూపండి



2 లో

● సమస్యకు శాస్త్రీయ పరిష్కారం వెతకండి ● ఉప్పాడ తీర ప్రాంతాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ● మారిటైం బోర్డు, కేంద్ర ఖగోళశాస్త్ర మంత్రిత్వశాఖ అధికారులతో కలసి తీర ప్రాంతంలో పర్యటన

పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే పనిని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మొదలుపెట్టారు. ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలను సముద్రపు కోత నుంచి కాపాడే క్రమంలో కార్యచరణకు దిగారు. బుధవారం ఉప్పాడ తీరంతో సముద్రపు కోతకు గురయిన ప్రాంతాన్ని సందర్శించారు.

## చర్చలు ఫలించేనా?

● ఈ నెల 6న తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ ● చంద్రబాబు రేవంత్‌ల సమావేశంలో సమస్యలకు చెక్ పడేనా ● ఇద్దరు ముఖ్యమంత్రుల భేటీలో అత్యంత కీలకంగా ఉన్న అంశాలు



3 లో

తెలుగు రాష్ట్రాల విభజన జరిగి పదేళ్లు దాటినా ఇప్పటికీ ఉమ్మడి సమస్యలు పరిష్కారం కాని సంగతి తెలిసిందే. గతంలో కేసీఆర్ - చంద్రబాబు కలిసి భేటీ అయినా.. అనంతరం జగన్ కేసీఆర్ కలిసి మాట్లాడుకున్నా ఈ సమస్యలు పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా జూలై 6వ తేదీనా చంద్రబాబు - రేవంత్ రెడ్డి ముఖాముఖీ భేటీలో విభజన సమస్యలపై పరిష్కరించనున్నారు. ఈ సమయంలో పలు పీటముడులుపై చర్చ జరుగుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ నెల ఆరో తేదీన సమావేశం కానున్న సంగతి తెలిసిందే.

## బీసీల వాటా

# తేల్చండి



● ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాధికారంలో మాకు చోటు లేదా ● ఇదెక్కడి న్యాయం.. అగ్రకులాల ఆధిపత్యం ఎన్నాళ్లు ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం

వివరాలు-7లో



## ఆంధ్రప్రదేశ్ టెట్, మెగా డీఎస్సీపై ప్రభుత్వం కీలక నిర్ణయం


అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో టెట్, మెగా డీఎస్సీ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు అభ్యర్థులకు సమయమివ్వాలని నిర్ణయించింది. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. త్వరలోనే టెట్, డీఎస్సీ పరీక్షల తేదీలను ప్రకటించనుంది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ఫైల్‌పై తొలి సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈ మొత్తం ప్రక్రియ 6 నెలల్లో పూర్తిచేసేలా కార్యాచరణ రూపొందించాలని మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. కొత్తగా బీఈడీ, డీఎడ్ పూర్తి చేసుకున్న వారికీ మెగా డీఎస్సీలో అవకాశం కల్పించనున్నారు.

టెట్, మెగా డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు మరింత సమయం కావాలని విద్యార్థి, యువజన సంఘాల నేతలు, పలువురు ఎమ్మెల్సీలు లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రిపరేషన్‌కు సమయం ఇస్తే బాగుంటుందని కోరడంతో వారి విజ్ఞప్తుల్ని పరిశీలించిన ఆయన.. విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు.

అభ్యర్థులకు టెట్‌కు 90 రోజులు, మెగా డీఎస్సీకి 90 రోజుల సమయం ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. త్వరలోనే టెట్, డీఎస్సీ నిర్వహణకు కొత్త తేదీలను ప్రభుత్వం ప్రకటించనుంది. మొత్తంగా ఈ ఏడాది డిసెంబర్‌లోగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేసి 2025 జనవరి నాటికి ఉద్యోగాలు ఇచ్చేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను మంత్రి లోకేశ్ ఆదేశించినట్లు సమాచారం.

# ఖరీఫ్, సాగునీటి విడుదలపై ఏపీ సీఎం రివ్యూ

● వ్యవసాయం, జలవనరుల శాఖలపై సీఎం సమీక్ష ● సాగునీటి విడుదల షెడ్యూల్‌ను ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు ● ప్రభుత్వ సాయం, సబ్సిడీలతో రైతుల సాగు ఖర్చులు తగ్గించాలి ● రైతులకు మళ్లీ పాత పంటల భీమా విధానం తీసుకువస్తాం ● సచివాలయంలో ఉండే ఐఏఎస్ అధికారులు పొలాలకు, రైతుల వద్దకు వెళ్లాలి, రైతులకు భరోసా కల్పించాలి ● గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణను గాలికి వదిలేసింది, మళ్లీ వ్యవస్థలు గాడిన పడాలి ● ఏపీ సిఎం నారా చంద్రబాబు నాయుడు



ఏపీ బ్యూరో ప్రతినిది, సూర్య ఖరీఫ్ పంటల సాగులో వ్యవసాయ శాఖ సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో సాగు, పంటలకు నీటి విడుదల అంశాలపై అగ్రికల్చర్, ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి వనరులను సక్రమంగా నిర్వహించి సాగునీటి కొరత అనేది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారు. ౕ సమీక్షలో అధికారులు సాగునీటి విడుదల ప్రణాళికను ముఖ్యమంత్రికి వివరించారు. గోదావరి డెల్టాకు జూన 1 నీరు విడుదల చేశామని...ఈ రోజు పట్టిసీమ, పుష్కర, తాటిపూడి, పురుషోత్తం పట్నం ద్వారా నీటి విడుదల మొదలుపెట్టినట్లు తెలిపారు. పులిచింతలలో నీటి లభ్యత లేదని....పట్టిసీమ ద్వారా వచ్చే నీటి ద్వారానే కృష్ణా డెల్టాకు సాగునీరు ఇస్తామని తెలిపారు. ఈ సీజన్ లో వర్షాలు బాగున్నాయని జూన్ నెలలో హీట్ వేవ్ ఉన్నా...ప్రస్తుతం వర్షాలు ఆశించిన స్థాయిలో ఉన్నాయని చెప్పారు. 45 మండలాల్లో మాత్రమే వర్షపాతం లోటు ఉందని...రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే సరాసరి 50 శాతం అదనపు వర్షపాతం నమోదు అయ్యిందని వివరించారు. ఈ సీజన్ లో ఇప్పటి వరకు 4,14,490 లక్షల ఎకరాలు సాగు జరగాల్సి ఉండగా 3,04,604 ఎకరాల సాగు జరిగిందని తెలిపారు. అనంతరం సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. గత 5 ఏళ్లలో ప్రభుత్వ విధానాల కారణంగా సాగు భారంగా మారిపోయిందని సిఎం అన్నారు. దేశంలో ఎక్కువ అప్పులు ఉండే రైతులు ఎవరంటే మన రైతన్నలే అనే పరిస్థితి వచ్చిందని సిఎం వ్యాఖ్యానించారు. ప్రభుత్వ సబ్సిడీలు, పాలసీల ద్వారా సాగుఖర్చులు తగ్గాలని సిఎం అన్నారు. గతంలో క్రమం తప్పకుండా సాయిల్ టెస్ట్ లు నిర్వహించి, రైతులకు పోషకాలు అంది%శీ%చే వాళ్లమని అన్నారు. అలాగే సీమ వంటి కరువు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున డ్రిప్ సబ్సిడీలు ఇచ్చామని..ఇలా రైతులకు మంచి చేసే అన్ని పథకాలను గత ప్రభుత్వం రద్దు చేసిందని సిఎం అన్నారు. ప్రాజెక్టుల నిర్వహణను గాలికి వదిలేశారని..కనీసం గేట్లకు గ్రీజు కూడా రాయలేదని అన్నారు. ఈ మొత్తం పరిస్థితి మారాలని,ప్రాజెక్టుల నిర్వహణ, నీటి నిర్వహణలో మళ్లీ ఉత్తమ విధానాలు అమలు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. నాడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జీరో బడ్జెట్ నాచురల్ ఫార్మింగ్ ను మూలనపడేశారని...మళ్లీ రైతులను ఆ దిశగా ప్రోత్సహించాలని సిఎం సూచించారు.డ్రోన్లతో పురుగు మందుల పిచికారీ పై అధ్యయనం చేయాలని...రైతులకు వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే పంటలకు అధికంగా పురుగు మందులు కొట్టే విధానాలకు స్వస్తి పలకాలని....ఏ తెగులుకు ఏ మందు కొట్టాలి అనే విషయంలో అధికారులు రైతులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. పంట కాలువల్లో 5 ఏళ్ల కాలంలో పూడిక కూడా తీయని దుస్థితి నెలకొందని.....అన్ని పంట కాలువల్లో గుర్రపుడెక్క తొలగించాలని ఆదేశించారు. కృష్ణా నదీ నీటిని రాయలసీమకు ఎక్కువ ఉపయోగించి.....వృథాగా పోయే గోదావరి వరద నీటిని సద్వినియోగం చేసుకుని కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వాలని సిఎం అధికారులకు సూచించారు. మళ్లీ పాత విధానంలో క్రాప్ ఇన్సూరెన్స్ తీసుకురావాలని అధికారులకు సూచించారు. రైతు భాగస్వామ్యంతో ఇక పంటల బీమా విధానం కొనసాగుతుందని చంద్రబాబు చెప్పారు. గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో ఆక్వాలో 29 శాతం గ్రోత్ తీసుకువస్తే...వైసీపీ ప్రభుత్వంలో అది 13 శాతానికి తగ్గిపోయిందని సిఎం అన్నారు. అలాగే హార్టికల్చర్ లో 17 శాతం వృద్ధి ఉంటే...గత పాలకుల అసమర్థత వల్ల అది కూడా తగ్గిపోయిందని ముఖ్యమంత్రి అన్నారు. అక్వా, హార్టికల్చర్ కు ప్రభుత్వంలో ఇక మరింత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. తీవ్ర నష్టాల్లో ఉన్న రైతులకు మళ్లీ భరోసా కల్పించేలా అధికారులు పనిచేయాలని సిఎం అన్నారు. ఐఏఎస్ అధికారులు సైతం సచివాలయం నుంచి పొలాలకు వెళ్లాలని...రైతులతో నేరుగా మాట్లాడాలని అన్నారు. అన్నదాతలకు అవసరం అయిన సూచనలు చేసి కొత్త సాగువిధానాలపై వారికి అవగాహన కల్పించాలని సిఎం సూచించారు. ఈ సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష వాయిదా!



అమరావతి, జులై 3: ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష వాయిదా పడింది. ఈ మేరకు పరీక్ష వేసినట్లు ఏపీపీఎస్సీ బుధవారం (జులై 7) ప్రకటన వెలువరించింది. తొలుత ఇచ్చిన ప్రకటన మేరకు జులై 28న మెయిన్స్ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. అయితే అడ్మినిస్ట్రేటివ్ కారణాలతో పరీక్షను వాయిదా వేస్తున్నట్లు ఏపీపీఎస్సీ తన ప్రకటనలో పేర్కొంది. పరీక్షను మళ్లీ ఎప్పుడు నిర్వహించాలన్న దానిపై త్వరలో కొత్త తేదీకి సంబంధించి మరో షెడ్యూల్ విడుదల చేయనున్న ఏపీపీఎస్సీ ఈ సందర్భంగా తన ప్రకటనలో వెల్లడించింది.

కాగా మొత్తం 899 పోస్టుల భర్తీకి గానూ గత ఏడాది డిసెంబర్ 7న ఏపీపీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులకు సంబంధించి ఫిబ్రవరి 25వ తేదీన ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించగా.. ఏప్రిల్ 10న ఫలితాలు వెలువడ్డాయి. 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేశారు. దీంతో మొత్తం 92,250 మంది అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపికయ్యారు. మెయిన్స్‌కు ఎంపికైన వారంతా జూన్ 5 నుంచి 18 వరకూ పరీక్ష కేంద్రం, పోస్టు, జోనల్, జిల్లా ప్రిఫరెన్సు వివరాలు నమోదు చేసుకోవాలని, ఆ మేరకు ఆప్షన్లు ఇచ్చుకోవాలని కమిషన్ కోరింది. తీరా పరీక్ష సమీపిస్తున్న సమయానికి మెయిన్స్ పరీక్షను వాయిదా వేస్తూ కమిషన్ నిర్ణయం తీసుకుంది.

అయితే తాజా నిర్ణయం మెయిన్స్ అభ్యర్థుల్లో అందోళన కన్నా సంతోషాన్నే ఇచ్చింది. ఎందుకంటే ఈ సారి గ్రూప్ 2 సిలబస్‌లో మార్పులు చేయడంతోపాటు, ఎన్నికల ప్రక్రియ వల్ల పూర్తి స్థాయిలో పరీక్షకు సన్నద్ధం కాలేకపోయామంటూ కొందరు అభ్యర్థులు.. మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలంటూ గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. పరీక్షకు సన్నద్ధమవడానికి మరికొంత సమాయం కావాలని ఏపీపీఎస్సీకి విజ్ఞప్తులు సైతం సమర్పించారు. ఈ క్రమంలో తాజాగా కమిషన్ మెయిన్స్ వాయిదా వేయడంతో పరీక్ష సన్నద్ధతకు మరింత సమయం లభించిందని అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను మరిచిపోయిందని వాటి నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. బుధవారం మహిళా మోర్చా నాయకురాలు వరలక్ష్మి, రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి సెక్రటరీ చెన్నమనేని స్రవంతి, మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఇచ్చిన హామీలు ఇచ్చి సరిగ్గా ఎనిమిది నెలలు పూర్తవుతుంది కానీ ఇప్పటివరకు హామీలు ఏమీ కూడా అమలు చేయడం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ , గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మార్వో వెంకటారెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి వారి యొక్క మేనిఫెస్టోలో ఎన్నో అమలు కాని హామీలను ప్రకటించి గద్దెనికి పాలయాపన చేస్తున్నారని ,పార్టీ ఫిరాయింపుల పై ఉన్న శ్రద్ధ పాలనపై లేదని ఎద్దేవా చేశారు మహిళలకు ఇస్తానన్న మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 రూపాయలు, నవవధువు కు ఇస్తానన్న తులం బంగారం,18 సంవత్సరాలు నిండి కాలేజీ కి వెళ్ళే ప్రతి ఆడపిల్లకు ఇస్తానన్న స్కూటీలు, విద్యార్థులకు ఇస్తానన్న ఐదు లక్షల విద్యార్థి హామి కార్డులు, మహిళలకు ఇస్తానన్న 4000 వేల పెన్షన్ బకాయిలతో సహా చెల్లిస్తామన్న హామీలను వెంటనే నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ తరవున స్థానిక ఎమ్మార్వో కు విన్నవిస్తూ ఇలా అమలు కాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా మా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధాకృాఎష్ణ యాదవ్, హనుమంతు నాయక్ ,రాజు శెట్టి, ఆంజనేయులు సాగర్, తిరుపతి, రమేష్, కవితా బాయ్, మౌనిక, హేమ, రాణి, సీమ మొదలగువారు పాల్గొన్నారు.

## ఉప్పాడ సముద్రపు కోత సమస్యకు పరిష్కారం చూపండి

● సమస్యకు శాస్త్రీయ పరిష్కారం వెతకండి ● ఉప్పాడ తీర ప్రాంతాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ● మారిటైం బోర్డు, కేంద్ర ఖగోళశాస్త్ర మంత్రిత్వశాఖ అధికారులతో కలసి తీర ప్రాంతంలో పర్యటన



ఏపీ బ్యూరో ప్రధాన ప్రతినిది, సూర్య : పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే పనిని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మొదలుపెట్టారు. ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలను సముద్రపు కోత నుంచి కాపాడే క్రమంలో కార్యచరణకు దిగారు. బుధవారం ఉప్పాడ తీరంతో సముద్రపు కోతకు గురయిన ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ మారీ టైమ్ బోర్డు, కేంద్ర ఖగోళశాస్త్ర మంత్రిత్వ శాఖ(ఎర్త్ సైన్స్ మినిస్ట్రి) అధికారులు, రెవెన్యూ అధికారులతో చర్చించారు. సముద్రపు కోతకు గల కారణాలు, నివారణోపాయాలు వారిని అడిగి తెలుసుకున్నారు.

ఉప్పాడ తీరంలోనే సముద్రం ఎందుకు ముందుకు వస్తోంది? దీనికి గల కారణాలు, తీరాన్ని కోతకు గురి కాకుండా చేయాల్సిన మార్గాలు అన్వేషించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, దీనిపై శాస్త్రీయంగా సర్వే నిర్వహించి పనులు మొదలు పెడదామని చెప్పారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఉప్పాడ గ్రామ తీర ప్రాంతంలో మొత్తం 84 ఎకరాల విస్తీర్ణంతో భూమి సముద్రంలో కలిసిపోయిందని జిల్లా సర్వేయర్ శ్రీ లక్ష్మీ నారాయణ తెలిపారు.

60 ఎకరాలు కోతకు గురయ్యాక సర్వే ప్రారంభించినట్టు, సర్వే ప్రారంభించిన తర్వాత మరో 20 ఎకరాలు సముద్రంలోకి వెళ్లిపోయిన విషయాన్ని వివరించారు. మొత్తం యు.కొత్తపల్లి మండల పరిధిలోని 8 తీర ప్రాంత గ్రామాల్లో 1360 ఎకరాలు కోతకు గురైన విషయాన్ని తెలుసుకుని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చెన్నై నుంచి ఉప్పాడ తీర ప్రాంత కోతపై పరిశోధన జరిపేందుకు వచ్చిన కేంద్ర ఖగోళశాస్త్ర మంత్రిత్వశాఖ అధికారులు, మారిటైం బోర్డు అధికారులను సముద్రపు కోతపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ శ్రీ షణ్మోహన్ సగిలి, ఎంపీ శ్రీ ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ శ్రీ వర్మ, జనసేన సమన్వయకర్త శ్రీ మరెడ్డి శ్రీనివాస్, బీజేపీ ఇంఛార్జ్ శ్రీ కృష్ణంరాజు, జనసేన పార్టీ జాతీయ అధికార ప్రతినిధి శ్రీ వేములపాటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూల వర్షంతో స్వాగతించిన ఉప్పాడ ప్రజలు


ఉప్పాడ తీర ప్రాంత కోత సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు అధికారులతో కలసి అధ్యయనానికి వచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఉప్పాడ గ్రామ ప్రజలు, తీర ప్రాంత గ్రామాల ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. మత్స్యకార మహిళలు పూల వర్షం కురిపించి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో గంజాయి నియంత్రణకు మంత్రుల సబ్ కమిటీ

**ఏపీ బ్యూరో ప్రధాన ప్రతినిధి, సూర్య : రాష్ట్రంలో గంజాయి, ఇతర మాధక ద్రవ్యాల నియంత్రణకు మంత్రుల సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్ర హెూమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన ఈ సబ్ కమిటీలో రాష్ట్ర మానవ వరుల అభివృద్ధి, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంధ్ర, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మరియు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సభ్యులుగా ఉన్నారు. ఈ సబ్ కమిటీ తొలి సమావేశం 4 వ తేదీ గురువారం రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాక్ మొదటి అంతస్తులో ఉదయం 11.00 గంటల నుండి జరుగనుంది. ఈ సమావేశంలో రాష్ట్ర డీజీపీ, సిఐడి, ఇంటెలిజెన్సు అదనపు డీజీలు మరియు సెబ్ డైరెక్టర్ పాల్గొంటున్నారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మాధక ద్రవ్యాల నియంత్రణకు తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలపై మంత్రుల సబ్ కమిటీని ఈ సమావేశంలో చర్చించనుంది.**

# అమరావతి ద్రోహి వైఎస్ జగన్

● అమరావతి ప్రజా రాజధాని ఉపాధి కల్పన, సంపద సృష్టి, పేదరిక నిర్మూలనకు కేంద్రం ● విధ్వంస పాలనకు జగన్ ఒక కేస్ స్టడీ ● తెలంగాణకు హైదరాబాద్‌లాగా... ఏపీకి అమరావతి సంపద కేంద్రం అయ్యేది ● ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేరుస్తాం...రాజధానిని పునర్నిర్మిస్తాం ● అమరావతిపై నమ్మకాన్ని మళ్లీ నిలబెడతాం.. కేంద్రం సాయంతో ముందుకు సాగుతాం ● ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ● రాజధాని అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం



ఏపీ బ్యూరో ప్రతినిధి, ప్రధాన ప్రతినిది : అమరావతి రాజధానిని విధ్వంసం చేసి తెలుగుజాతికి జగన్ తీరని అన్యాయం చేశారు. దేశ చరిత్రలో జగన్ లాంటి వ్యక్తిత్వం ఉన్న వారు తప్ప ఇంకెవరూ రాజధాని మార్పు నిర్ణయాన్ని తీసుకోరు. విధ్వంసానికి జగన్ ఒక కేస్ స్టడీ. మాకు రాజధాని లేదు అని చెప్పుకునేంత పాపం రాష్ట్ర ప్రజలు ఏం చేశారు.? రాష్ట్రంలో పుష్కలంగా వనరులు ఉన్నాయి...తెలివి తేటలు గల మానవ వనరులు ఉన్నాయి. పెట్టుబడుల కోసం ప్రపంచం వ్యాప్తంగా ఇక్కడికి వచ్చే అవకాశం ఉంది. అలాంటి రాష్ట్రాన్ని ఐదేళ్ల పాటు విధ్వంసంతో నాశనం చేశారు" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. వెలగపూడి సచివాలయంలో రాజధాని అమరావతిపై బుధవారం శ్వేతపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...

**రాష్ట్ర నడిబొడ్డున అమరావతి రాజధాని**

"రాష్ట్ర విభజన జరుగుతుందని, ఇక్కడ రాజధాని కట్టాల్సి వస్తుందని ఎవరూ అనుకోలేదు. రాజధానికి ఏ పేరు పెడితే బాగుంటుదని ఆలోచిస్తున్నప్పుడు రామోజీరావు ఎంతో పరిశీలన చేశాక చరిత్ర సృష్టిస్తుందని అమరావతి పేరును సూచించారు. దానికి రాష్ట్ర ప్రజలంతా కూడా హర్షం వ్యక్తం చేశారు. రాజధాని శంకుస్థాపనకు ప్రతి గ్రామం నుండి నీరు, మట్టి తెచ్చాం. దేశంలోని అన్ని పవిత్రమైన ప్రదేశాల నుండి నీరు, మట్టిని కూడా తీసుకొచ్చాం. కొంతమంది అమరావతే రాజధానిగా ఎందుకు ఉండాలని అడుగుతున్నారు...కుప్పం వారికైనా...ఇచ్ఛాపురం వారికైనా సమదూరంగా అమరావతి ఉంటుంది. బుద్ధి ఉన్న ఏ వ్యక్తీ అమరావతి రాజధానిని వ్యతిరేకించరు. రాజధానికి రెండు వైపులా 12 చొప్పున పార్లమెంట్ లు ఉన్నాయి. విభజన అనంతరం శివరామృష్ణ కమిటి రాష్ట్రంలో పర్యటిస్తే...కృష్ణా, గుంటూరు లేదా ఆ రెండు జిల్లాల మధ్య రాజధాని ఉండాలని ఎక్కువ మంది తమ అభిప్రాయాలను చెప్పారు. అప్పటికే రూ.15 వేల కోట్లు ఆర్థిక లోటు ఉంది. సైబరాబాద్ నిర్మాణ అనుభవంతో అమరావతిని నిర్మించాలని ఆలోచించాం. హైదరాబాద్ కు నాడు సరిగా కరెంట్, నీళ్లు లేవు...రానురాను అన్నీ కలిసొచ్చాయి. ఎంతో మంది ప్రయత్నించినా వీలుపడని కృష్ణా జలాలను హైదరాబాద్ కు తీసుకొచ్చాం. 14 రోజుల పాటు అమెరికాలో తిరిగి ఐటీ గురించి వివరించి పరిశ్రమలు తీసుకొచ్చాం. పెద్దపెద్ద ఇంజనీరింగ్ కాలేజీలు తీసుకొచ్చాం. నా హయాంలో సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, ఎయిర్ పోర్టులకు భూములు ఇచ్చిన వారు సంతృప్తిగా ఉండేలా చేశా. అమరావతికి ల్యాండ్ పూలింగ్ సాధ్యమవుతుందా అని అనుమానపడ్డాం. కానీ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 34,400 ఎకరాలను రైతులు ముందుకొచ్చి ఇచ్చారు. పదేళ్ల పాటు రైతులకు కౌలు ఇవ్వాలని నిర్ణయించాం. వ్యయసాయ కూలీలకు నెలకు రూ.2,500 పెన్షన్ అందించాం...ఈ నెల 1వ తేదీనే దాన్ని రూ.5000కు పెంచి అందించాం. రాష్ట్ర భవిష్యత్తును ఆకాంక్షించే ఎవరైనా సరే అమరావతిని రాజధానిగా ఒప్పుకోవాల్సిందే." అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఉద్యోగ కల్పనకు నిలయంగా రాజధాని రూపకల్పన**

"రోడ్లు, ఇతర నిర్మాణాలకు 27,885, రిటర్నబుల్ ప్లాట్ల కింద 11,826, ఇతర అవసరాలకు 14,037 ఎకరాలు పోను ప్రభుత్వం వద్ద 8,274 ఎకరాలు ఉంటుంది. ప్రభుత్వం వద్దనున్న భూమిని విక్రయించి కూడా రాజధాని నిర్మాణం చేయొచ్చని ఆలోచించాం. కేంద్ర ప్రభుత్వం కేపిటెల్ గెయిన్ మినహాయింపు ఇచ్చింది. రూ.2,500 కోట్లు ఇవ్వడానికి కేంద్రం ఒప్పుకుని రూ.1500 కోట్లు కూడా అందించింది. రాష్ట్రం నడిమధ్యలో రాజధాని ఉండాలని నాడు అసెంబ్లీలో జగన్ అన్నారు. నేను ఇల్లు కట్టుకున్నా...మీరు కట్టుకోలేదు అని నన్ను అన్నారు. కానీ తర్వాత ఏం నిర్ణయాలు తీసుకుని ఎలా మాటలు మార్చారో అంతా చూశాం. రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకుతో పాటు ఏఐఐబీ, జెఐసీఏ వంటి సంస్థలు ఆర్థిక తోడ్పాటుకు ముందుకు వచ్చాయి. సింగపూర్ తో ఎంఓయూ కుదుర్చుకున్నాం. మొదట సీఆర్డీయే మాస్టర్ ప్లాన్, తర్వాత రాజధాని మాస్టర్ ప్లాన్ ను సింగపూర్ అందించింది. నవ నగరాలకు రూపకల్పన చేసి మాస్టర్ ప్లాన్ అందించారు. దేశంలోనే స్మార్ట్ సిటీగా, ప్రపంచ స్థాయి నగరంగా ఆర్థిక రాజధానిగా అమరావతి విజన్ రూపొందించాం. పరిశ్రమలతో పాటు ఉద్యోగాల కల్పన కేంద్రంగా నిర్ణయించాం. నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా ఉండాలని రూపొందించాం. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ తో పాటు అన్ని విభాగాలు ఒక చోట ఉండాలని మాస్టర్ ప్లాన్ లో నిర్ణయించాం. ఇందులో పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇచ్చాం. ఏ సిటీకి కి.మీ మేర నదుల అవకాశం లేదు...కానీ అమరావతికి ఉంది. రెండు నదులను అనుసంధానం చేసే కాన్సెప్ట్ తో రూపకల్పన చేశాం. రూ.51,687 కోట్లతో రాజధానులకు అంచనా వేసి రూ.41,170 కోట్లకు టెండర్లు పిలిచాం. అప్పటికి జరిగిన నిర్మాణాలకు గాను రూ.4,318 కోట్లు బిల్లులు చెల్లించాం...రూ.1,268 కోట్లు ఇప్పటికీ పెండింగులో ఉన్నాయి." అని సీఎం చంద్రబాబు వివరించారు.

**అధికారంలోకి రాగానే విధ్వంసం ప్రారంభం**

"2019లో అధికారంలోకి రాగానే విధ్వంసం ప్రారంభించారు. కనీసం నిబంధనలు కూడా పాటించకుండా ప్రజావేదికను కూల్చేశారు. తర్వాత మూడు రాజధానులు ప్రకటించారు. జీఎన్.రావు, బోస్టన్ కమిటీ అంటూ ఎన్ని విన్యాసాలు చేయాలో అన్నీ చేశారు. ప్రజావేదిక శిధిలాలను తొలగించవద్దని ఇప్పుడు అంతా చెప్తున్నారు. అది చూస్తే ప్రతి ఒక్కరిలో గత ప్రభుత్వ విధ్వంసం గుర్తుకురావాలి. 1631 రోజుల పాటు రాజధానికి భూములిచ్చిన రైతులు పోరాటం చేశారు. జగన్ నిర్ణయంతో రైతులు రోడ్డున పడ్డారు. తిరుపతి యాత్రకు వెళితే ఉండటానికి మండపాలు ఇవ్వకుండా వేధించారు. అరసవెల్లి యాత్రకు వెళితే దాడులు చేసి మధ్యలోనే నిలిపేయించారు." అని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారంలోకి రాగానే నిర్మాణాలకు గ్రహణం**

"గత పాలకులు అధికారంలోకి రాగానే రాజధానిలో అన్ని నిర్మాణాలను మధ్యలోనే నిలిపేశారు. వ్యవసాయ కూలీలకు అందించాల్సిన పెన్షన్లు, రైతులకు ఇవ్వాల్సిన కౌలు నిలిపేశారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేశారు. రూ.వెయ్యి కోట్లు గ్రాంట్ రాకుండా కేంద్రానికి తప్పుడు ఫిర్యాదులు చేశారు. సింగపూర్ కన్సార్టియంపైనా ఆరోపణలు చేశారు. 14 ఎకరాల్లో 12 టవర్లతో నిర్మాణం తలపెట్టిన హ్యాపీ నెస్ట్ ను నాశనం చేశారు. అది పూర్తైతే ప్రభుత్వానికి రూ.57.37 కోట్లు ఆదాయం వచ్చేది..మున్ముందు రూ.885 కోట్లకు పెరిగేది. కానీ దాన్ని కూడా నాశనం చేయడంతో ఇప్పుడు రూ.164.5 కోట్లు నష్టం, రాజధాని పరిధిలోని రోడ్లు, బిల్డింగులు డ్యామేజ్ అయ్యాయి" అని సీఎం చంద్రబాబు వివరించారు.

దెబ్బతిన్న రాష్ట్ర బ్రాండ్

"గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంసంతో రాజధాని నిర్మాణం ఖర్చు పెరిగింది. రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ బాగా దెబ్బతింది. పెట్టుబడి దారుల్లో నమ్మకం సన్నగిల్లింది. వెల్త్ జనరేషన్ పెరగలేదు. చిన్నపాటి ఉపాధికి కూడా పక్కరాష్ట్రానికి వెళ్లాల్సి వచ్చింది. అన్ని రంగాలు రివర్స్ అయ్యాయి. నిధులు ఇవ్వకపోవడంతో మధ్యలో ఉన్న పనులు పూర్తవ్వలేదు. రెవెన్యూ ఆదాయం తగ్గిపోయింది. చివరకు రోడ్లను కూడా వదలకుండా తవ్వుకుపోయారు. ఏపీలో భూముల విలువ కూడా తగ్గిపోయింది. హైకోర్టు, హెచ్ఓడీ, సచివాలయాలకు సంబంధించిన ఐకానిక్ పునాదులు అన్నీ నీళ్లలో ముంచారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆలిండియా సర్వీస్ అధికారుల భవనాలు పూర్తి చేయలేదు. గెజిటెడ్ అధికారులు, మంత్రులు, జడ్జిల కోసం నిర్మించతలపెట్టిన వాటిని కూడా అర్థాంతరంగా నిలిపేశారు. 2019లో ఎక్కడున్న పనులు ఐదేళ్ల పాటు అక్కడే ఉన్నాయి." అని సీఎం చంద్రబాబు అన్నారు.

**జగన్ విధ్వంసాన్ని ప్రజలు మర్చిపోకూడదు**

చరిత్ర తలచుకుంటే బాధగా ఉంది. చేసిన కష్టం వృధా అయింది. అది చూస్తే మనసు నిగ్రహం చేసుకోలేని పరిస్థితి. ఇది తెలుగుజాతికి చేసిన ద్రోహం. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రం నిలబడాలని పని చేశాం. పదేళ్లుగా రాజధాని లేదు. ఉమ్మడి రాజధాని కాలం కూడా అయిపోంది. పెట్టుబడిదారులు నమ్మకాన్ని కోల్పోయారు. సింగపూర్ ప్రతినిధులు వస్తారో రారో తెలీదు. ఈ దుర్మార్గులు మళ్లీ వస్తే తమ పరిస్థితి ఏంటో అన్న ఆలోచనలో పారిశ్రామిక వేత్తలు ఉన్నారు.



## ఊరూరా మీసేవ

మీ సేవ
సులభంగా, వేగంగా

ఏపీ బ్యూరో, ప్రధాన ప్రతినిధి,. సూర్య : ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన వందలాది సేవలందిస్తున్న మీ సేవ కేంద్రాలను ఊరూరా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మహిళాశక్తి పథకం కింద రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వీటిని మంజూరు చేయనుంది. కేంద్రాలు ఏర్పాటుకు ముందు కొచ్చే సంఘాలను ఎంపిక చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను తాజాగా ఆదేశించింది. ఆగస్ట్ 15 నాటికి వీటిని ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4,525 మీ సేవ కేంద్రాలున్నాయి. వీటిలో మూడు వేల వరకు నగర, పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలుండగ వేయిన్నర వరకే గ్రామాల్లో ఉన్నాయి.ధ్రువీకరణ పత్రాల తోపాటు ఆధార్ సేవలు, దరఖాస్తులు, చెల్లింపులు సహా 150కి పైగా ప్రభుత్వ, 600కు పైగా ప్రైవేటు కార్యకలాపాల కోసం గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలు, నగరాల్లోని కేంద్రాల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళాశక్తి పథకం కింద మీసేవ కేంద్రాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది.గ్రామైక్య సంఘాల పేరిట : గ్రామైక్య సంఘాల(విలేజ్ ఆర్గనైజేషన్) పేరిట మహిళా శక్తి మీసేవ కేంద్రాలను (ఎమ్మెస్ ఎమ్మెస్సీ) రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది. కేంద్రం ఏర్పా టుకు రూ.2.50 లక్షల రుణాన్ని స్త్రీనిధి ద్వారా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంజూరు చేస్తుంది. వీటితో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో పేరొందిన కంపెనీల నుంచి కంప్యూటర్లు, ప్రింటర్లు, జీపీఎస్, బయోమెట్రిక్ పరికరాలు, కెమెరా, ఇంట ర్నెట్ కనెక్షన్ కొనుగోలు చేయాలి. కేంద్రాలు ప్రారంభమైన తర్వాత ఆయా సంఘాలు రుణాన్ని నెలనెలా తిరిగి చెల్లించాలి. స్త్రీనిధి, స్థానికంగా ఉన్న గ్రామ పంచాయతీ, ప్రభుత్వ పాఠశాల, రైతు వేదిక, అంగన్వాడీ కేంద్ర భవనాలు లేదా ఇతర ప్రభుత్వ భవనాలు, వాటి ప్రాంగణాల్లో మీసేవ కేంద్రానికి 10 అడుగుల పొడవు, పది అడు గుల వెడల్పుతో వసతి కల్పిస్తారు.

# జూలై 8 నుంచి ఉచిత
# ఇసుక విధానం అమలు

● సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం ● మంత్రి కొల్లు రవీంద్రకు ఆదేశాలు జారీ ● కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా స్థాయిలో కమిటీల ఏర్పాటు ● ఇసుక లోడింగ్, రవాణా ఛార్జీలు నిర్ణయించేందుకు సన్నాహాలు

అమరావతి : జులై 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానం అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని మంత్రి కొల్లు రవీంద్రకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ల అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి, ఇసుక లోడింగ్, రవాణా ఛార్జీలు నిర్ణయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇసుక అక్రమ తవ్వకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. గత ఐదేళ్లలో ఇసుక పాలసీ వల్ల పేదలు తీవ్రంగా నష్టపోయారని, గృహనిర్మాణ రంగం కుదేలైందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో 2014-2019 మధ్య కాలంలో రాష్ట్రంలో అమలులో ఉన్న ఇసుక విధానం, 2019-2024 మధ్య అమ్మకాల లాభ, నష్టాలపై అధికారులతో చంద్రబాబు చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక అమ్మకాల పేరుతో భారీగా దోపిడి జరిగిందని చెబుతున్న కూటమి సర్కార్.. ఎన్నికలకు ముందు తమ ప్రభుత్వం అధికారం చేపట్టితే ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత ఇసుక పాలసీ ద్వారా పేదలకు ఉచితంగా ఇసుక అందించాలని నిర్ణయించుకున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఇసుక అమ్మకాల విధానంలో ఎవరు లబ్ధిపొందారు అనే దానిపై ఆరా తీస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక పాలసీ వల్ల ధరలు పెంచడంతో పేదలు తీవ్రంగా నష్టపోయారని, దీంతో గృహ నిర్మాణ రంగం పూర్తిగా కుదేలయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చేందుకు తక్షణమే ఇసుక ధరలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. దీనిలో భాగంగా రీచ్‌లు, స్టాక్‌పాయింట్లు, డంప్‌ల పరిధిలో ఎంత ఇసుక అందుబాటులో ఉందని అధికారులను సీఎం ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 40 లక్షల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అధికారులు వెల్లడించారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు బుధవారం సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో పలు అంశాలపై అధికారులతో చర్చించారు. దీనిలో



భాగంగా ఖరీఫ్ సీజన్ కార్యాచరణతోపాటు నకిలీ విత్తనాల విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

## పవన్ కల్యాణ్ చొరవతో వీడిన యువతి మిస్సింగ్ మిస్టరీ



విజయవాడ ... ప్రేమన్నాడు.. ఆ తర్వాత పెళ్లన్నాడు. మాయ మాటలతో ట్రాప్ చేశాడు. అంతా నిజమని నమ్మిన యువతిని రాష్ట్రాల సరిహద్దులనే దాటించేశాడు. కనిపించకుండాపోయిన బిడ్డ కోసం ఓ తల్లి చేస్తున్న పోరాటం ఎట్టకేలకు ఫలించింది. మిస్టరీగా మారిన యువతి మిస్సింగ్ కేసును ఛేదించిన బెజవాడ పోలీసులు.. కేటుగాడిని కటకటాల్లోకి నెట్టారు. పాపను అమ్మ దగ్గరికి క్షేమంగా చేర్చారు. క్రైమ్ థ్రిల్లర్‌ను తలపించేలా సాగిందీ స్టోరీ.

తొమ్మిది నెలల సుదీర్ఘ విచారణ తర్వాత పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన యువతి మిస్సింగ్ కేసు సుఖాంతమైంది. అదృశ్యమైన యువతిని సేఫ్‌గా ఇంటికి చేర్చారు పోలీసులు. యువతిని ట్రాప్ చేసి తీసుకెళ్లిన కేటుగాడిని కటకటాల్లోకి నెట్టారు పోలీసులు. అంతేకాదు, ఆ నీచుడి నిక్రుష్టపు వ్యవహారాలన్నీ బయటకు తీస్తున్నారు. ఇక,ఈ మిస్సింగ్ కేసులో బిగ్ ట్విస్ట్ ఇస్తూ.. తనను అంజాద్ బెదిరించి తీసుకెళ్లాడంటూ.. మాచవరం పోలీసులకు పిర్యాదు చేసింది యువతి. దీంతో, అంజాద్‌పై పలు సెక్షన్ల కింది కేసు నమోదు చేశారు పోలీసులు.

భారత ప్రభుత్వం
రికవరీ అధికారి కార్యాలయం - II
రుణాల రికవరీ ట్రిబ్యునల్
(ఆర్థిక సేవల విభాగం, మంత్రిత్వ శాఖ
ఫైనాన్స్, భారత ప్రభుత్వం)
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి,
దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020
డిమాండ్ నోటీసు
(అప్పుల రికవరీ సెక్షన్లు 25 నుండి 28 వరకు నోటీసు
మరియు దివాలా చట్టం, 1993 మరియు రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2
ఆదాయపు పన్ను చట్టం, 1961)
R.P.No.394 of 2020 in OA No.306 of 2019
ది లక్ష్మీ విలాస్ బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ బ్రాంచ్, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా
వర్సెస్
M/s శ్రీ పద్మావతి ఏజెన్సీస్ మరియు ఇతరులు
To
(CD 1) M/s శ్రీ పద్మావతి ఏజెన్సీస్, దాని ప్రొప్రైట్రిక్స్ Y.S.V.V. పద్మావతి ద్వారా, D.No.3-88A, యెనుగువారి వీధి, కిర్లంపూడి, తూర్పు గోదావరి
(CD 2) శ్రీ.వీర వెంకట పద్మావతి యెనుగు
W/o.Y యేసుబాబు, డో.నం.3-69, మెయిన్ రోడ్, జగపతి నగర్, గ్రామ పంచాయతీ, కిర్లంపూడి మండలం, తూర్పుగోదావరి జిల్లా. ఇంకా వద్ద: A-107, ట్రావెన్‌కోర్ రెసిడెన్సీ, పోతేరి, చెన్నై, తమిళనాడు - 603203.
(CD 3) శ్రీ.యేనుగు యేసుబాబు, S/o.Y.రాజులు (చివరి), డో.నం.3-69, మెయిన్ రోడ్, జగపతి నగర్, గ్రామ పంచాయతీ, కిర్లంపూడి మండలం, తూర్పుగోదావరి జిల్లా.
ఇంకా వద్ద: A-107, ట్రావెన్‌కోర్ రెసిడెన్సీ, పోతేరి, చెన్నై, తమిళనాడు - 603203.
OA/306/2019లో గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేయబడిన రికవరీ సర్టిఫికేట్ ప్రకారం, **రూ. 37,11,561.36 ps (రూపాయలు ముప్పై ఏడు లక్షల పదకొండు వేల ఐదు వందల అరవై ఒకటి మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే)** పెండెంట్‌లైట్ మరియు భవిష్యత్తు వడ్డీతో పాటు @ 13.50% p.a. నెలవారీ విశ్రాంతితో ఫారమ్ **05.04.2019** సాక్షాత్కారమయ్యే వరకు మరియు మీకు వ్యతిరేకంగా ఖర్చులు చెల్లించబడతాయి (జాయింట్‌గా మరియు అనేకంగా / పూర్తిగా / పరిమితంగా).
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం, 1993 మరియు నిబంధనల క్రింద ఉన్న రుణాల రికవరీకి అనుగుణంగా రికవరీ చేయబడుతుంది.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించాలని మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు.
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు **02.08.2024 ఉదయం 10.30** గంటలకు హాజరు కావాలని మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా, మీరు చెల్లించవలసి ఉంటుంది:
(ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ.
(బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు చెల్లించాల్సిన సర్టిఫికేట్ మొత్తాన్ని రికవరీ చేయడం కోసం జరిగే ఇతర ప్రక్రియ.
ఈ తేదీ: 21.06.2024న నా చేతి ద్వారా మరియు ట్రిబ్యునల్ ముద్ర కింద ఇవ్వబడింది
(B.N.S.V.S.K. బంగార్‌రాజు)
రికవరీ ఆఫీసర్

# మళ్లీ పట్టిసీమ నుంచి నీళ్లు

● కృష్ణా డెల్టా రైతుల్లో హర్షాతిరేకాలు ● బహుళార్థక సాధక ప్రాజెక్ట్ పోలవరం పనులు నత్తనడక ● దశాబ్దాల కిందట పూర్తికావాల్సిన ప్రాజెక్టుకు అనేక అడ్డంకులు ● గత ప్రభుత్వం పట్టిసీమ ఎత్తిపోతల పథకంపై శీతకన్ను ● వర్షాభావ పరిస్థితులతో కృష్ణా బేసిన్‌లో నీటి కొరత ● పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా గోదావరి జలాల తరలింపు ● ఒకే రోజు నాలుగు పథకాల ద్వారా నీటి విడుదల



అమరావతి... పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం విడుదల చేశారు. 4, 5, 6 పంపుల ద్వారా 1,050 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన మంత్రి.. యంత్రాలు, మోటార్లకు పూజలు నిర్వహించారు. అనంతరం పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ఫోటో ప్రదర్శనను ఆయన తిలకించారు. అక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. నదుల అనుసంధానం ద్వారా మాత్రమే దేశాన్ని కరవు రహితంగా మార్చగలమని అభిప్రాయపడ్డారు. దేశంలో ఆ ప్రక్రియకు చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే వృథాగా నీటిని అరికట్టవచ్చని తెలిపారు. పోలవరం ముంపు మండలాలను తెలంగాణ నుంచి ఆంధ్రాలో విలీనం చేయించడం చంద్రబాబు నాయుడు ముందుచూపునకు నిదర్శనం.. పోలవారం ప్రాజెక్ట్ ఆలస్యం జరుగుతుంది కాబట్టే పట్టిసీమను చేపట్టారు.. దీని ద్వారా ఏటా 80 టీఎంసీల నీటి వినియోగం జరుగుతోంది.. గతంలో పట్టిసీమను మాజీ సీఎం జగన్ ఒట్టిసీమ అని ఎద్దేవా చేశారు.. కానీ, ఇప్పుడు అదే బంగారమైంది.. పట్టిసీమ పుణ్యమా అని కృష్ణా డెల్టాకు తాగు, సాగునీరు అందుతుంది.. జగన్ పాలన అంతా విధ్వంసాలే.. తాగునీటి వ్యవస్థను నిర్వీర్యం చేశారు.. అని వ్యాఖ్యానించారు.పట్టిసీమ నుంచి నీళ్లు విడుదల చేయకపోతే లక్షలాది ప్రజల దాహార్తిని ఎలా తీరుస్తారు? ఒక్క చుక్క నీటినీ వృథా చేయొద్దని ముఖ్యమంత్రి చెప్పారు. తాడిపూడి నుంచి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం.. ఏలేరు రిజర్వాయర్‌లో నిల్వ వల్ల స్టీల్ ప్లాంట్, విశాఖ నగరానికి తాగునీరు అందుతుంది.. ఏలేరులో నీటి నిల్వకు ప్రయత్నిస్తున్నాం. ఒకే రోజు నాలుగు పథకాల ద్వారా నీటిని విడుదల చేయడం చరిత్రాత్మకం... అధికారులతో సమన్వయం చేసుకుని నీటి నిర్వహణ సమర్థంగా చేపడుతున్నాం.. పోలవరం ఫలాలు పట్టిసీమ ద్వారా కొంతమేర కృష్ణా డెల్టాకు అందుతున్నాయి అని నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు అన్నారు.ఇక, పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలతోపాటు అటు కృష్ణా డెల్టాలో వేలఎకరాలకు సాగునీరు అందుతుంది. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ ద్వారా నీటి తరలింపునకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. నాలుగేళ్లలో కేవలం 60 టీఎంసీలు వరకు మాత్రమే ఎత్తిపోశారు.

## సకాలంలో జీతాలు, పెన్షన్ల చెల్లింపులు సంతోషదాయకం

ఏపీ బ్యూరో ప్రధాన ప్రతినిధి, సూర్య ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు ఈ మధ్యకాలంలో ఎన్నడు లేనివిధంగా జీతాలు పెన్షన్లు సకాలంలో జమ అవటం ఆనందదాయకమని ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు %ఖుం% శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి %జష్ర% పురుషోత్తం నాయుడు తెలియజేశారు. గత ఐదు సంవత్సరాలుగా ఉద్యోగులు ఉపాధ్యాయులు మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సకాలంలో జీతాలు రాక, జీతాలు ఎప్పుడు పడతాయో తెలియక, పెన్షన్లు జమ అవక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారనీ శ్రీ %ఖుం% శివారెడ్డి తెలిపారు. సమర్థుడైన అనుభవశాలి అయిన ముఖ్యమంత్రి ఉండటంవల్లనే దీని మీద దృష్టి సారించి జీతాలు సకాలంలో చెల్లించారని తెలిపారు.

రికవరీ అధికారి కార్యాలయం - II
రుణాల రికవరీ ట్రిబ్యునల్
(ఆర్థిక సేవల విభాగం, మంత్రిత్వ శాఖ
ఫైనాన్స్, భారత ప్రభుత్వం)
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి,
దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020
డిమాండ్ నోటీసు
(అప్పుల రికవరీ సెక్షన్లు 25 నుండి 28 వరకు నోటీసు
మరియు దివాలా చట్టం, 1993 మరియు రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2
ఆదాయపు పన్ను చట్టం, 1961)
R.P.No.508 of 2018 in OA No.264 of 2017
ది లక్ష్మీ విలాస్ బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ బ్రాంచ్, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా
వర్సెస్
M/s SES జనరల్ స్టోర్స్ మరియు ఇతరులు
To
(CDR 1) M/s. SES జనరల్ స్టోర్స్, దాని ప్రతినిధి ప్రొప్రైటర్ A.V.N సురేష్ ద్వారా డి.నెం.4-259, గోపాలనగర్, మెట్టకూరు, యానాం-533464.
(CDR 2) శ్రీ.ఎ.వి.ఎన్. సురేష్, S/o స్వామి నాయుడు, D.No.1-13-086, III క్రాస్ రోడ్, గోపాలనగర్, యానాం-533464.
(CDR 3) శ్రీ ఆకుల స్వామి నాయుడు, S/o చిన్న సత్యనారాయణ, D.No.1-13-086, III క్రాస్ రోడ్, గోపాలనగర్, యానాం-533464.
(CDR 4) శ్రీ దున్నాల వెంకటేశ్వర వర ప్రసాద్, D.No.11-1-88, నల్లవారి వీధి, అమలపు రామ్-533201.
గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం OA/264/2017లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేయబడిన రికవరీ సర్టిఫికేట్ ప్రకారం రూ.84,12,512/- (ఎనభై నాలుగు లక్షల పన్నెండు వేల ఐదు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) పెండెంటెలైట్ మరియు భవిష్యత్తు వడ్డీతో పాటు @ 13.50% p.a. నెలవారీ విశ్రాంతితో w.e.f. 15.03.2017 రియలైజ్ అయ్యే వరకు మరియు ఖర్చులు మీకు వ్యతిరేకంగా మారాయి (జాయింట్‌గా మరియు అనేకంగా/పూర్తిగా/పరిమితం).
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం, 1993 మరియు నిబంధనల క్రింద ఉన్న రుణాల రికవరీకి అనుగుణంగా రికవరీ చేయబడుతుంది.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించాలని మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు.
4. దిగువ సంతకం చేసిన వారి ముందు **02.08.2024న ఉదయం 10.30 గంటలకు** తదుపరి చర్యల కోసం హాజరు కావాలని మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి ఉంటుంది:
(ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ
(బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికేట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి జరిగే ఇతర ప్రక్రియ.
ఈ తేదీ: 21.06.2024న నా చేతి ద్వారా మరియు ట్రిబ్యునల్ ముద్ర కింద ఇవ్వబడింది
(B.N.S.V.S.K. బంగార్‌రాజు)
రికవరీ ఆఫీసర్

# ఢిల్లీలో తెలంగాణ సీఎం బిజీ

● హైకమాండ్ పెద్దలతో సీఎం రేవంత్ భేటీ! ● పీసీసీ చీఫ్ ఎంపిక, మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ పెద్దలకు వివరణలు ● కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌తో మంతనాలు ● సీసీ చీఫ్ రేసులో మధుయాష్కీ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్ పేర్లు

ఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో బిజీగా ఉన్నారు. టీపీసీసీ చీఫ్ ఎంపిక, మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ పెద్దలకు వివరించేందుకు మరోసారి ఆయన ఢిల్లీ వెళ్లారు. సాయంత్రం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు.

**ఢిల్లీలో మకాం**

పీసీసీ చీఫ్ పోస్ట్ కోసం ఆశావహులు అందరూ ఇప్పటికే ఢిల్లీలో మకాం వేశారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి సీఎం పదవి ఇవ్వడంతో బీసీ నేతకు పీసీసీ చీఫ్ పదవి వరించే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది. పీసీసీ చీఫ్ రేసులో మధుయాష్కీ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మధుయాష్కీకి రాహుల్ గాంధీ అండదండలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా ఎదిగారని, ఆయనపై హైకమాండ్‌కు సాఫ్ట్ కార్నర్ ఉందనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి.

**ఎవరా నలుగురు..?**

మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించనున్నారు. నలుగురికి బెర్త్ కన్ఫామ్ అనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఆ నలుగురు ఎవరనే దానిపై సస్పెన్షన్ కొనసాగుతోంది. ఇటీవల పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస రెడ్డి, నల్గొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, హైదరాబాద్ నుంచి దానం నాగేందర్ పేర్లు వినిపిస్తున్నాయి. జగిత్యాల జిల్లాకు చెందిన సీనియర్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి



పేరు కూడా వినిపిస్తోంది. వీరిలో ముగ్గురికి బెర్త్ కన్ఫామ్ అని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

**సీతక్కకు హోం శాఖ..!!**

సీఎం రేవంత్ రెడ్డితో సన్నిహితంగా ఉండే సీతక్క మంత్రి పదవి మారనుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆమెకు ప్రమోషన్ ఇచ్చి హోం మంత్రి పదవి అప్పగించే అవకాశం ఉందని ఊహాగానాలు వెలువడుతున్నాయి.

## రక్షిత మంచినీటి పథకాలపై ప్రత్యేక దృష్టిపెట్టండి

ఏపీ బ్యూరో ప్రధాన ప్రతినిధి, సూర్య : రక్షిత తాగునీరు, పారిశుద్ధ్యంతో ప్రజల ఆరోగ్య రక్షణ తద్వారా జీవన ప్రమాణాల మెరుగుకు దోహదం చేస్తాయని... దీన్ని దృష్టిలో ఉంచుకొని రక్షిత, సమగ్ర రక్షిత మంచినీటి పథకాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ సృజన.. కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, ఇరిగేషన్‌బీ రహదారులు, భవనాలుబీ ప్రజారోగ్యం, ఏపీఈడబ్ల్యుఐడీసీ సూపరింటెండింగ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాల పరిధిలో మంజూరైన పనులు, చేపట్టిన పనులు, వాటిలో పురోగతి తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు.. 7,917 చేతిపంపులతో పాటు 868 రక్షిత మంచినీటి పథకాలు/డైరెక్ట్ పంపింగ్, 19 సమగ్ర రక్షిత మంచినీటి పథకాలు ఉన్నట్లు వివరించారు. అదే విధంగా రక్షిత, సమగ్ర రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ, ఆర్వో ప్లాంట్ల స్థితిగతులు, తాగునీరు చెరువుల పరిస్థితి, వివిధ పథకాల ద్వారా పురోగతిలో ఉన్న పనులు, జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పనుల పురోగతి తదితరాలకు సంబంధించిన అంశాలను వివరించారు. ఇదే విధంగా మిగిలిన ఇంజనీరింగ్ విభాగాల అధికారులు తమ పరిధిలోని మానవ వనరులు, కార్యకలాపాలు తదితరాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ తాగునీరు ఎట్టిపరిస్థితుల్లోనూ కలుషితం కాకుండా అప్రమత్తతతో ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పైపులైన్ల లీకేజీలు లేకుండా చూసుకోవాలని.. క్షేత్రస్థాయి అధికారులతో సరైన సమన్వయంతో తాగునీటి సరఫరా వ్యవస్థల రక్షణపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. తాగునీటి నమూనాలను పరీక్షించేందుకు విజయవాడలోని డిస్ట్రిక్ట్ ల్యాబ్‌తో పాటు నందిగామ సబ్ డివిజన్ ల్యాబ్ ఉన్నందున.. వీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు బ్యాక్టీరియలాజికల్ కెమికల్ టెస్ట్‌లు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ ఎ.వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ డీవీ రమణ, ఇరిగేషన్ ఎస్ఈ



ప్రసాద్‌బాబు, ఆర్ అండ్ బీ ఎస్ఈ వీకే విజయశ్రీ, ప్రజారోగ్యం ఈఈ డి.భూషణం, ఏపీఈడబ్ల్యుఐడీసీ బి.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ డా. జి.సృజన జిల్లా పారిశ్రామిక రంగంపైనా సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని వివిధ పరిశ్రమలు, వాటి పురోగతిపై చర్చించారు. ప్రతి నెలా క్రమంతప్పకుండా జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎంఈజీపీ క్రెడిట్ లింక్డ్ రాయితీ పథకంపై సరైన విధంగా అవగాహన కల్పించి.. అర్హులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.

భారత ప్రభుత్వం
రికవరీ అధికారి కార్యాలయం - II
రుణాల రికవరీ ట్రిబ్యునల్
(ఆర్థిక సేవల విభాగం, మంత్రిత్వ శాఖ
ఫైనాన్స్, భారత ప్రభుత్వం)
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి,
దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020
డిమాండ్ నోటీసు
(అప్పుల రికవరీ సెక్షన్లు 25 నుండి 28 వరకు నోటీసు
మరియు దివాలా చట్టం, 1993 మరియు రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2
ఆదాయపు పన్ను చట్టం, 1961)
RC/1076/2019 30.06.2023
ది లక్ష్మీ విలాస్ బ్యాంక్, రాజమండ్రి బ్రాంచ్, రాజమండ్రి
వర్సెస్
M/s. సూర్య స్టీల్స్, దాని భాగస్వాములు మరియు ఇతరులు ప్రాతినిధ్యం వహిస్తారు
To
(CD 1). M/s. సూర్య స్టీల్స్, దాని భాగస్వాములు శ్రీ మట్టె నాగ సూర్య వెంకట సత్యనారాయణ, D.No.8-18-49, పెద్ద మసీదు వీధి, కంభం కొల్టీ స్ట్రీట్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా.
(CD 2). శ్రీ మట్టె నాగ సూర్య వెంకట సత్యనారాయణ, S/o.Late.M.రామారావు, D.No.8-18-49, పెద్ద మసీదు వీధి, కంభం కొల్టీ వీధి, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా.
(CD 3). శ్రీమతి.ఎం. నాగ సూర్య వెంకట ప్రభావతి, W/o.N S V సత్యనారాయణ, D.No.8-18-49, పెద్ద మసీదు వీధి, కంభం కొల్టీ వీధి, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా.
(CD 4). శ్రీ మట్టె రామారావు (డిసీజ్డ్)
(CD 5). Ms.M. తులసి, D/o.M N S V సత్యనారాయణ, D.No.8-18-49, పెద్ద మసీదు వీధి, కంభం కొల్టీ వీధి, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా.
(CD 6). Ms.M.పద్మావతి, D/o. లేట్. M.రామారావు, D.No.8-14-11, మాంధాతవారి లేన్, వేణుగోపాలస్వామి స్ట్రీట్, రాజమండ్రి - 533101
గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం ద్వారా **OA/804/2018**లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేయబడిన రికవరీ సర్టిఫికేట్ ప్రకారం, **రూ. 1,54,27,463/- (ఒక కోటి యాభై నాలుగు లక్షల ఇరవై ఏడు వేల నాలుగు వందల అరవై మూడు రూపాయిలు మాత్రమే)** పెండెలైట్ మరియు భవిష్యత్తు వడ్డీతో పాటు @ 11.45% p.a. **30.06.2018** వరకు సమ్మేళనం నెలవారీ విశ్రాంతిని పొందే వరకు మరియు మీకు చెల్లించాల్సిన ఖర్చులు (జాయింట్‌గా మరియు అనేకంగా / పూర్తిగా / పరిమితంగా)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం, 1993 మరియు నిబంధనల క్రింద ఉన్న రుణాల రికవరీకి అనుగుణంగా రికవరీ చేయబడుతుంది.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించాలని మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు.
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు **02.08.2024 ఉదయం 10.30 గంటలకు** హాజరు కావాలని మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు.
4. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా, మీరు చెల్లించవలసి ఉంటుంది:
(ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ.
(బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికేట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి జరిగే ఇతర ప్రక్రియ.
ఈ తేదీ: 30.06.2024న నా చేతి ద్వారా మరియు ట్రిబ్యునల్ ముద్ర కింద ఇవ్వబడింది
(B.N.S.V.S.K. బంగార్‌రాజు
రికవరీ ఆఫీసర్

“ఆకాశం కూలిపోనీ.. కొండచరియలు విరిగిపడనీ.. అగ్ని పర్వతాలు బ్రద్దలవ్వనీ.. సముద్రాలు ఉప్పొంగనీ... గమ్యం వైపు నీ పయనం మాత్రం ఆపకు..! “సమస్త శక్తి మీలోనే వుంది.లేవండి..మేల్కోండి..! మీ ఆశయం సిద్ధించే వరకు అవిశ్రాంతంగా పోరాడండి..!” అంటూ నిద్రాణమైన బానిసత్వంలో వున్న మన దేశానికి, యువతరానికి ప్రేరణ, అనంత ఉత్సాహాన్ని, వ్యక్తిత్వపు పాఠాలను అందించి మన భారతీయ ప్రాచీన ఔన్నత్యాన్ని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన భారతీయ ఆత్మ స్వామి వివేకానంద.విశ్వవిఖ్యాత భౌతిక శాస్త్రవేత్త నికోల టెస్లా మొదలు గాంధీజీ,అరబిందో,రవీంద్రనాథ్ ఠాగూర్, జంషెడ్జీ టాటా,జగదీష్ చంద్రబోస్, సుభాష్ చంద్రబోస్ బరాక్ ఒబామా, అబ్దుల్ కలాం వంటి మహానుభావులను ప్రభావితం చేసిన అనంతశక్తి వివేకానంద.మన ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా వివేకానంద బోధనలతో ప్రభావితం అయ్యి దేశసేవకు బయలుదేరానని చాలా సందర్భాల్లో చెబుతుంటారు.తల్లిదండ్రులచే నరేంద్రనాథ్ దత్తాగా నామకరణం పొందిన వివేకానందుడు 1863

## ఆకలి చావులు లే భారతం

## వివేకానంద స్వప్నం

జనవరి 12న జన్మించి 1902 జూలై 4న అస్తమించారు.కేవలం 39సంవత్సరాలు మాత్రమే జీవించిన వివేకానంద వేదాంత,యోగ, తత్వశాస్త్రాలతో పాటు వివిధ మత గ్రంథాలు, విజ్ఞాన శాస్త్రం లోని నూతన పోకడలను సైతం అధ్యయనం చేసి,శోధించి, ఆంగ్ల భాషపై అనర్గళమైన వాగ్ధాటిని సాధించి తన బోధనలతో సమాజంపై అత్యంత ప్రభావం చూపారు.ఉన్నత కుటుంబంలో పుట్టినప్పటికీ చిన్నప్పటి నుంచే పేదల పట్ల సేవాభావం,పెద్దల పట్ల వినయ, విధేయత ప్రదర్శించేవారు.అమోఘమైన జ్ఞాపకశక్తిని కలిగివుండి దైవం గురించి తెలుసుకోవాలనే అమితాసక్తిని కలిగి వుండేవారు. భగవంతునితో ప్రత్యక్ష అనుభవం కావాలని నిరంతరం తపించిన నరేంద్రుని జీవితంలో రామకృష్ణ పరమహంస రావడంతో ఎన్నో మలుపులు, మెరుపులు వచ్చాయి.వివేకానందుడిని కారణజన్ముడిగా భావించిన రామకృష్ణ పరమహంస తనశక్తినంత ఆయనకు ధారపోసి మనదేశాన్ని ఆకలి, అజ్ఞానం నుంచి కాపాడి యావత్ ప్రపంచానికి వేలాదిసంవత్సరాల మన సంస్కృతి సాంప్రదాయాలు, విభిన్న భాషలు, విభిన్న మతాల జీవన విధానాలలోని ఏకత్వాన్ని చాటిచెప్పాలనే గురుతర బాధ్యతను వివేకానందకు ఇచ్చారు.తన గురువు ఆశయాన్ని నిలబెట్టాలనే సంకల్పం బలంగా వున్న సందర్భం లోనే తన తండ్రి చనిపోయి కుటుంబం మొత్తం పేదరికం ఆవరించింది.ఆకలిబాధలతో తల్లడిల్లింది.కుటుంబం కోసం కొన్నాళ్ళు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి తను పస్తులుండి కుటుంబ సభ్యుల ఆకలి తీర్చేవారు.కటిక నేలపై నిద్రించేవారు.ఆ తరుణంలోనే రామకృష్ణ తన ఆధ్యాత్మిక శక్తులన్నింటిని వివేకానందకు ధారపోసి అస్తమించారు.తన గురువు చెప్పిన మన భారతీయ పునర్ వైభవం గురించి భారత దేశం మొత్తం తన బోధనలతో ప్రభావితం చేశాక,మనం స్వాతంత్ర్య సాధించాలని దేశ ప్రజలకు ఉద్భోదించి,ప్రపంచానికి చెప్పడానికి తన ప్రయాణానికి మాత్రమే అవసరమైన విరాళాలు స్వీకరించి ప్రపంచ సర్వమత సభలో ప్రసంగించడానికి అమెరికా వెళ్ళారు. 1893 సెప్టెంబర్ 11 న షికాగో వివేకానంద ప్రసంగం నేటికి ప్రపంచ ప్రభావిత ఉపన్యాసాలలో మొదటి స్థానం అని చెప్పవచ్చు.మానవ మనుగడ ఈ భూమిపై ఉన్నంతవరకు ఆనాటి ఉపన్యాసపు సందేశం మా”నవ జాతులను” కొన్ని శతాబ్దాలు ప్రభావితం చేస్తూనే వుంటుంది.అక్కడ మై డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా అనగానే సభికులనుంచి విశేష స్పందన లభించింది.మనలోని సోదరత్వపు మానవత్వానికి యావత్ ప్రపంచం సెల్యూట్ చేసింది.పురాతన సంస్కృతి కలిగిన నా హైందవ దేశం పరమత సహనాన్ని,మత సామరస్యాన్ని బోధించిందని, నదులన్నీ సముద్రంలో కలిసినట్లే విభిన్న మతాల సారాంశం మానవత్వమనే సముద్రంలో కలుస్తుందని చెప్పారు. తన బాధ్యతను సంపూర్ణంగా నిర్వర్తించి స్వదేశానికి వచ్చాక 1897 లో రామకృష్ణ మఠం స్థాపించారు.రామకృష్ణ మిషన్‌తో నేటికి ఎన్నో సామాజిక కార్యక్రమాలతో ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించింది. మన దేశ సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన పుస్తకాలు,వివేకానంద మరియు రామకృష్ణ బోధనలతో కూడిన పుస్తకాలు, జీవిత చరిత్రలు చాలా తక్కువ వెలతో అందిస్తున్నారు. కొన్ని లక్షల మంది కి ఆంగ్ల భాష ను, కమ్యూనికేషన్ స్కిల్స్ ను ఉచితంగా నేర్పిస్తూనే వున్నారు.వివేకానంద వారి స్ఫూర్తితో ఎంతో మంది సోదరి నివేదిత వంటి విదేశీయులు మనదేశానికి వచ్చి వివేకానంద ఆశయాలనుగుణంగా తమ ప్రాపంచిక సుఖాలను త్యజించి సన్యాసిగా జీవించారు.పేదలకు సేవ చేశారు.ఆదర్శ గురు శిష్యులుగా పేరొందిన రామకృష్ణ, వివేకానంద స్ఫూర్తితో నేడు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో విద్యాసంస్థలకు, సామాజిక సేవా సంఘాలకు,విద్యార్థి సంఘాలకు,శరణాలయాలకు రామకృష్ణ, వివేకానంద పేర్లు పెట్టారు.వాళ్ల విగ్రహాలను నిర్మించారు.మన భారత ప్రభుత్వం ప్రతిసంవత్సరం వివేకానంద జన్మదినమైన జనవరి 12 ను జాతీయ యువజన దినోత్సవం గా ఎన్నో ప్రత్యేక కార్యక్రమాలతో నిర్వహిస్తుంది.ఆన్ లైన్ సాక్షిగా ఆధునికత తో పరుగులు పెడుతూ పర్యావరణం, మతాధిపత్యం, పేదరికం,యుద్ధ వాతావరణం వంటి పలుసమస్యలతో సతమతమవుతున్న నేటి ప్రపంచానికి వివేకానంద చెప్పిన సందేశాలే పరిష్కారాలు. ”సిద్ధాంతాలు, పిడి వాదాలు, సాంప్రదాయాలు,దేవాలయాలు మున్నగు వాటిగురించి ఆలోచించకు.ఆధ్యాత్మిక శక్తిని సముపార్జించండి.ఇతర ధర్మాలను నిందించవద్దు.ప్రతి మతంలోను,ప్రతి సిద్ధాంతంలోను ఎంతోకొంత మంచి వుంటుంది.సర్వమతాలలోని ఏకత్వాన్ని దర్శించండి.మానవాళికి సాయం చేయండి.ఆకలితో వున్నవాడికి వేదాంత బోధనలు ఎందుకు? పట్టెడన్నం చాలు అంటారు” వివేకానంద.ఆదర్శంగల వ్యక్తి వెయ్యి తప్పులు చేస్తే,ఏ ఆదర్శం లేని వ్యక్తి యాభై వేల తప్పులు చేస్తాననడం నిస్సంశయం.కాబట్టి ఒక ఆదర్శాన్ని కలిగివుండటం మంచిదంటూ ఉక్కు సంకల్పం,ఇనుప కండరాలు కల్గిన పదిమంది చాలు ఈ దేశ భవిష్యత్తును మార్చగలరని మనందరిపై తన అచంచలమైన ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించారు వివేకానంద.నేను వివేకానంద గురించి చదివాక నాలో దేశభక్తి వెయ్యింతలు అయ్యింది అంటారు గాంధీజీ.వేలసంవత్సరాల చరిత్ర కల్గిన నా భారతజాతి ఆధ్యాత్మిక, నైతిక, సామాజిక స్పృహ,విభిన్నతలోని ఏకత్వం వంటివి తెలుసుకోవాలంటే వివేకానంద రచనలు చదవండి అంటారు రవీంద్రనాథ్ ఠాగూర్.అందుకే నేటి భారతం వివేకానంద వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆకలి చావులు లేని అభివృద్ధి భారతం లో నిర్మాతలమై యావత్ ప్రపంచానికి మన గొప్పతనాన్ని చాటి చెబుదాం.విశ్వగురువుగా రామకృష్ణ , వివేకానంద శిష్యులుగా మన పునర్ వైభవంను శతకోటి తారల తళుకుల మధ్య సగర్వంగా మన జాతీయ త్రివర్ణ పతాకపు స్ఫూర్తినందిద్దాం.

# నూతన చట్టాలతో భారత పౌరులకు సత్వర న్యాయం?

● ఆధునిక సమాజ అవసరాలను తీర్చడంలో విఫలమైన నాటి సర్కారు ● కాలం చెల్లిన బ్రిటీష్ పాలకుల భారత శిక్షా స్మృతి ● సమకాలీన మార్పులు చట్టాల్లో మార్పులు ● కాలం చెల్లిన చట్టాల స్థానంలో కొత్త చట్టం ● జస్టిస్ ‘ డి’ వై ‘చంద్రచూడ్ వాఖ్యలుఅభినందనీయం

నేదునూరి కనకయ్య
9440245771

బ్రిటిష్ పాలనలో ఈస్టిండియా కంపెనీ భారతదేశంలో న్యాయవ్యవస్థను సమూలంగా మార్చింది .బ్రిటిష్ తరహా కోర్టులను హైకోర్టులను నెలకొల్పింది.1860 నుంచి వివిధ శిక్షాస్మృతులు అమల్లోకి వచ్చాయి. నేరస్థుల శిక్షించి పౌరులను రక్షించవలసిన చట్టాలు సామాన్యున్ని శిక్షించే సాధనాలుగా మారాయనే విమర్శలు ఉన్నాయి. ఈ” శిక్షా స్మృతి” స్థానంలో రూపొందించిన కొత్త బిల్లులను పార్లమెంటు సభ్యులు ఆపైన రాష్ట్రపతి ఆమోదించడంతో అవి నేటి నుంచి (జూలై 1 నుండి) అమలులోకి వస్తున్నాయి.భారత దేశంలో 163 యేళ్ల క్రితం బ్రిటిష్ వారు వారి పాలన సౌలభ్యం కోసం రూపొందించిన భారత శిక్షా స్మృతి ( ఇండియన్ పీనల్ కోడ్) కి కాలం చెల్లింది. సమకాలీన సామాజిక ‘ఆర్థిక రాజకీయ ‘సాంస్కృతిక మార్పులకు అనుగుణంగా చట్టాల్లో మార్పులు అనివార్యత ఏర్పడింది.వలస పాలన కాలం నాటి నేర న్యాయ చట్టాలు ఆధునిక సమాజ అవసరాలను తీర్చడంలో విఫలమైనాయి. కేంద్ర ప్రభుత్వం ‘2023 లో రూపొందించిన చట్టాలు జూన్ 1 వ తేదీ నుండి అమలుకు వచ్చాయి.

నేరస్థులు శిక్ష పడకుండా స్వేచ్ఛగా తిరుగుతూ మరిన్ని నేరాలకు పాల్పడుతు సామాజిక ‘అశాంతికి ‘ సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న ధోరణులు సమాజంలో ప్రబలడం శోచనీయం. కాలం చెల్లిన ఇండియన్ పీనల్ కోడ్ ను తొలగించి కేంద్ర ప్రభుత్వం దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడం పట్ల మేధావులు న్యాయ నిపుణులుసామాజిక ఆర్థికవేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతిస్తున్నారు. ప్రభుత్వం 2020లో క్రిమినల్ చట్టాల సంస్కరణ సంఘాన్ని నెలకొల్పింది. ఆ సంఘం సిఫారసుల మేరకు పాత చట్టాల స్థానంలో కొత్త చట్టాలనురూపొందించారు.21 వ శతాబ్ది అవసరాలకు అనుగుణంగా భారత న్యాయ సంహిత ‘భారతీయ శిక్షా అధినియమ్ ‘భారతీయ నాగరిక్ సురక్షా సంహిత పేరుతో కొత్త చట్టాలు రూపొందించారు. వలస పాలనలో శిక్ష సహితంగా ఉన్న చట్టాలు ఇప్పుడు న్యాయ సంహితంగామారాయి. ఇండియన్ పీనల్ కోడ్ తో పాటు బ్రిటిష్ వారు రూపొందించిన క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ తొలగించి వాటి స్థానంలో కొత్త ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో చేయబోయే కొత్త చట్టం కోసం “ది భారతీయ న్యాయ సంహిత బి”2023 “ను తీసుకొచ్చింది. అదేవిధంగా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానములో కొత్త చట్టం కోసం “ది భారతీయ నాగరికత సురక్ష సంహిత “బి20 23 ఇండియన్ ఎవిడెన్స్ ఆక్ట్ స్థానంలో కొత్త చట్టం “ భారతీయ సాక్ష్య చట్టం 2023 ను రూపొందించారు.

కొత్తచట్టాలు బిసత్వర న్యాయం పాతకాలం నాటి చట్టాలు అప్పటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని కాపాడేవిగా వారి పాలన బలోపేతానికి ఆనాటి చట్టాలుపనిచేశాయి. అంతేగాక ఆ చట్టాలు శిక్షించడమే తప్ప న్యాయం చేయడంలో విప్లమైనాయి .కేసుల విచారణ లో అంతులేని జాప్యాన్ని అరికట్టి సత్వర న్యాయం కలిగించే ఉద్దేశ్యం తో కొత్త చట్టాలు రూపొందించినట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నాటి చట్టాలు శిక్షించడానికి తప్ప న్యాయం చేయడంలో విఫలమైనాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొవడం గమనార్హం. అందుకే కాలం చెల్లిన చట్టాల స్థానంలో కొత్త చట్టాలు చేపట్టారు. కొత్త చట్టాల ద్వారా భారత పౌరులకు న్యాయం జరుగుతుందని వారి హక్కుల రక్షించ బడతాయని హోం మంత్రి తెలిపారు .కేసుల విచారణలో చోటు చేసుకుంటున్న తీవ్ర జాప్యాన్ని అరికట్టడానికి ఈ బిల్లులలో కఠిన నిబంధనలు ప్రవేశపెట్టారు.

**నేరదర్యాప్తు గడువు** : నాగరిక సురక్ష సంహిత నేర దర్యాప్తు కావడానికి గడువు ఏడేళ్ళు అంతకుమించి శిక్ష పడే నేరాలకు సంబంధించి ఫోరెన్సిక్ నిపుణులునేర స్థలములో సాక్షాధారాలు సేకరించాలని 176 వసెక్షన్ నిర్దేశిస్తుంది. 173 సెక్షన్ నేరాల దర్యాప్తు విచారణకు డిజిటల్ పద్ధతులను అనుమతించారు. అధునాతన సాంకేతికసాయంతో శీఘ్రంగా న్యాయసాధనకు వీలు కల్పిస్తుంది .ఈ సంహిత జీరోఎఫ్ ‘ఐ’ ఆర్ అనే విప్లవాత్మక పద్ధతిని ప్రవేశపెట్టారు. కొత్త చట్టం ప్రకారం ఈ కేసులోనైనా తొలత విచారణ జరిపి అవసరం అయితే ఎఫ్’ఐ’ఆర్ దాఖలు చేయాలి .పోలీస్ స్టేషన్ తో సంబంధం లేకుండా ఘటన ఎక్కడ జరిగినా ఏ పోలీస్ స్టేషన్ నుండైనా ఎఫ్’ఐ’ఆర్ దాఖలు చేయవచ్చు. పోలీస్ స్టేషన్ వెళ్లకుండానే ఎస్’ఎం’ఎస్ ద్వారా సమాచార సాధనాల ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. అరెస్ట్ చేసిన వ్యక్తులు వివరాలు పోలీస్ స్టేషన్లో అందరికి కనిపించేలా ప్రదర్శించాలి.

నేరాలపై దర్యాప్తు చేసే సంస్థలకు ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని కొత్త చట్టం వీలు కలిపిస్తుంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిందితుల బాధితుల సాక్షాలను విచారించడం. వాంగ్మూలం రికార్డుచేయడంజరుగుతుంది.ఎవిడెన్స్ యాక్ట్ భారతదేశం అంతటికి వర్తిస్తుంది. దాంట్లో ఉన్న ఇండియా అనే పేరు తొలగించారు. భారతదేశ భూభాగం వె లుపల ఉన్న ప్రాంతాలకు చెందిన డిజిటల్ రికార్డును సాక్ష్యంగా పరిగణిస్తారు. స్మార్ట్ ఫోన్స్’ డిజిటల్ ఉపకరణాలను సాక్ష్య దారాలుగా పరిగణిస్తారు.దేశద్రోహ చట్టాన్ని ‘రాజ ద్రోహం పేరుతో తీసుకొచ్చింది. ప్రభుత్వ విధానాలు విమర్శించే వారిని ప్రజల హక్కులను అణచివేయడానికి ఈనిబంధన ఉపయోగపడుతుందనే విమర్శలు ఉన్నాయి. అరెస్టు సందర్భంగా ఖేడీలు వేయటాన్ని పునరుద్ధరించడం తప్పనిసరిగాఎఫ్’ ఐ ‘ఆర్ నమోదు చేయడం ప్రస్తుత నిబంధనలను తొలగింపు దేశాన్ని పాత పద్ధతుల్లోకి తీసుకుపోతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

శిక్షారకమైన నేరం జరిగినప్పుడు ఏ పోలీస్ స్థానంలో అయినా ఎఫ్’ఐ’ఆర్ దాఖలు చేయవచ్చు. దాన్ని 15 రోజుల్లోగా నేరం జరిగిన స్థలంలోని పోలీసు స్టేషన్ కు బదిలీ చేయాలని 173 వ సెక్షన్ చెబుతుంది. నేరాలు నేరస్తుల ‘ట్రాకింగ్ వ్యవస్థ సైతం అమలులోకి వస్తుంది. డిజిటల్ యుగానికి తగినట్లు సాక్షాలను అనుమతిస్తుంది. ఎలక్ట్రానిక్ రికార్డులను ప్రాథమిక సాక్ష్యంగా అంగీకరిస్తారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో సమర్పించడానికి అనుమతి ఉంది.విచారణ ద్వారా నేరస్తులకు కఠిన శిక్షలు విధించడానికి ఆధునిక సాంకేతికత డిజిటల్ వీడియోగ్రఫీ ‘ఎవిడెన్స్




ఉపయోగించనున్నట్లు చట్టములో పేర్కొనడం గమనార్హం.ఎవిడెన్స్ సేకరణలో డిజిటల్ సాంకేతికతికతను ఉపయోగించడం వల్ల కేసుల ఫైల్ టాంపరింగ్ జరిగే అవకాశం వుండదు. సాక్ష్యాలు నిర్ధారించడం సులభమవుతుంది. విచారణలో’ ట్రాన్స్పరెన్సీ ‘ అకౌంటబిలిటీ ‘ విశ్వసనీయత కు అవకాశం వుంటుంది. 1)దేశంలో మహిళలు మైనర్ బాలికల మీద జరుగుతున్న నేరాలపై విచారణను ప్రాధాన్యత ఇస్తారు.2)పెళ్లి చేసుకుంటానని యవతులను మోసగించిన లైంగిక సంబంధం పెట్టుకున్నా సెక్షన్ 69 ప్రకారం నేరంగా పరిగణిస్థారు. 3)మైనర్ బాలికలపై గ్యాంగ్ రేప్ లకు పాల్పడితే వారికి మరణ శిక్ష జీవిత ఖైదు విధించబడుతుంది4)రేపులు ‘లైంగిక అత్యాచారాలు అరికట్టడంలో నూతన చట్టాలు పనిచేస్తాయని ఆశిద్దాం. 5)బాధిత మహిళలకు పిల్లలకు ఆసుపత్రులు ఉచిత వైద్యంఅందించాలి.6)ఉగ్రవాదం ‘ఉగ్రవాద చర్యలను తొలిసారిగా నేరచట్టం కిందికి తీసుకొచ్చారు.7) నిర్లక్ష్యంలో వాహనాలు నడిపి మరణానికి కారణమైన వారికి ఐదేళ్ల వరకు శిక్షను పెంచారు.8) శిక్షణ అమలులో భాగంగా నిందితులు సామాజిక సేవలు చేయాలని కొత్త నిబంధన విధించారు. నీ చర్య నేరస్తుల్లో మానసిక ప్రవర్తనకు దారి తీసి నేర రహిత సమాజ స్థాపనకు దోహదపడుతుంది.

**కొత్త చట్టాలు ఇబ్బందులు** కొత్త చట్టాలలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి .భారతీయ నాగరిక్ సురక్ష సంహిత పోలీస్ కస్టడీ సమయాన్ని 15 రోజుల నుంచి 60బి 90 రోజుల వరకు పొడిగించడంపై విమర్శలు తలెత్తుతున్నాయి. ఇది పౌరుల హక్కులకు భంగం కలిగిస్తుందనే అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. రాజ ద్రోహం అనే పదాన్ని చట్టం నుంచి తొలగించడం బాగానే ఉన్నప్పటికీ ‘దేశ సమైక్యత సార్వభౌమత్వం’ సమగ్రతలకు భంగం కలిగించే చర్యలను శిక్షారంగా ప్రకటించారు.

నూతన చట్టాలు మన సమాజాన్ని కొత్త మలుపు తిప్పబోతున్నాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ‘జస్టిస్ ‘డి ‘వై చంద్రచూడ్ వాఖ్యా నించడం అభినందనీయం. నూతన చట్టాలు నైతిక ప్రమాణాలకు బాటలు వేయాలి. కానీ అవి పౌరుల హక్కులను హరించకుండా జాగ్రత్త పడాలని న్యాయని పుణులు అంటున్నారు.


సత్వర న్యాయ కల్పనకు న్యాయవ్యవస్థలో పాలన సంస్కరణలు చేపట్టాలి.కోర్టుల్లో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పదవులను భర్తీ చేయాలి అపరిష్కృత కేసుల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలి. లోక అదాలత్ వ్యవస్థను ‘న్యాయ పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా కేసులను వేగంగా పరిష్కరించి న్యాయ వ్యవస్థపై నమ్మకం పెంపొందించడానికి ప్రభుత్వం సమగ్రమైన చర్యల తీసుకొని దేశ ప్రజలకు స్వదేశీ న్యాయ చట్టాలు ( నూతన చట్టాలు) సామాజిక ఆర్థిక న్యాయాన్ని అందిస్థాయిని ఆశిద్దాం.

# పట్టణాభివృద్ధి గాడిన పడేదెప్పటికి?

● సాంస్కృతిక వారసత్వంతో సందడిగా మహానగరం ● ఐటీ పవర్ హబ్లకు ప్రసిద్ధి చెందింది ● పట్టణ ప్రాంతాలప్రజలకు రిఫ్రెష్మెంట్ అవసరం ● వ్యవసాయేతర రంగంలో ఉపాధిని పెంచడం అవశ్యం ● రాజధానిలో నత్త నడక నడుస్తున్నపలు బ్రిడ్జి ల పనులు ● శరవేగంగా పూర్తి చేయటం ద్వారా మరింత వృద్ధికి బాటలు

డా. యం. సురేష్ బాబు
9989988912

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరం 430 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగి ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో ఇది కూడా ఒకటి. దీనిని పెర్ల్ సిటీ అని కూడా అంటారు. హైదరాబాద్ ఇటీవలి సంవత్సరాలలో అసాధారణ వృద్ధిని సాధించింది. బలమైన ఐటీ రంగం, అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్ మరియు గొప్ప సాంస్కృతిక వారసత్వంతో సందడిగా ఉన్న మహానగరం, ఈ దక్షిణ భారత నగరం గతంలో దాని చారిత్రక సౌందర్యానికి ప్రసిద్ధి చెందింది. ఇది ఐటీ పవర్ హబ్లకు ప్రసిద్ధి చెందింది ప్రపంచ స్థాయి విద్యా సంస్థలు, ఆసుపత్రులు నైపుణ్యం కలిగిన శ్రామికశక్తికి ప్రధాన వనరుగా ఉంది. పెరల్ సిటీ ఇప్పుడు మైక్రోసాఫ్ట్, గూగుల్, టిసిఎస్ మరియు ఇతర అనేక బహుళజాతి కంపెనీలతో ప్రపంచంలోని గ్లోబల్ ఐటి కేంద్రాలలో ఒకటిగా మారింది. ఇది భారతదేశానికి ఫార్మా రాజధానిగా కూడా అభివృద్ధి చెందుతోంది. పైన పేర్కొన్న అన్ని సానుకూల కారణాల వల్ల, నగరం పెట్టుబడులు ఉపాధికి ఆకర్షణీయంగా ఉంది. ఇది మెట్రో ఔటర్ రింగ్ రోడ్ వంటి మంచి రవాణా వ్యవస్థను కలిగి ఉంది. హైదరాబాద్లో, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు హైదరాబాద్ అనే చారిత్రక నగరం అభివృద్ధికి రెండు ప్రభుత్వ సంస్థలు పనిచేస్తున్నాయి. స్ట్రాటజిక్ రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ (ఎస్ఆర్డిపి)ని రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని కింద హైదరాబాద్ నగరంలోని 8 జంక్షన్లలో గ్రేడ్ సెపరేటర్లను చేపట్టారు. మొదటి ప్రాజెక్ట్ కొండాపూర్ అయ్యప్ప సొసైటీ అండర్పాస్ 450 మీటర్ల పొడవు. ఇది కూడా పూర్తి చేసి జనవరి 3, 2018న ప్రారంభించబడింది. ప్రభుత్వం కూడా మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించింది. దీని కింద, అనేక వధువులు, ఫ్లైఓవర్లు, స్విమ్మింగ్ పూల్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ మరియు నగరంలోని వివిధ ప్రదేశాలలో చేపల మార్కెట్లు. హెచ్ఎండిఏ ప్రాంతంలో, 3132 సరస్సులు గుర్తించబడ్డాయి మరియు 2546 సరస్సులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సరిహద్దులుగా నిర్ణయించబడతాయి. కొత్త రాష్ట్రం మూసీ నదిని సంరక్షించడంపై కూడా దృష్టి సారించింది, దీని కోసం ఉప్పల్ భగత్ వద్ద రివర్ ఫ్రంట్ అభివృద్ధిని ఏర్పాటు చేశారు. మియాపూర్ వద్ద ఇంటర్సిటీ బస్ టెర్మినల్ కూడా ప్లాన్ చేయబడింది. ఇది ప్రయాణీకులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు వారి సిబ్బందికి ఒక-స్టాప్ ఇంటిగ్రేటెడ్ సౌకర్యాలను అందిస్తుంది. పురాతన సరస్సులలో ఒకటి నగరంలోని హుస్సేన్ సాగర్, ఈ లేక్సైట్ జైకా ఒడిఏతో హుస్సేన్ సాగర్ లేక్ మరియు క్యాచ్మెంట్ ఏరియా ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్ట్ భాగస్వామ్యం అనే ప్రాజెక్టు ప్రారంభించింది. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం సరస్సు నీటి నాణ్యతను మెరుగుపరచడం ద్వారా కాలుష్య కారకాల ప్రవేశాన్ని నిరోధించడం మరియు పోషక-సమృద్ధిగా ఉన్న అవక్షేపాలను తొలగించడం. ప్రజలకు పట్టణ ప్రాంతాలలో రిఫ్రెష్మెంట్ అవసరం. దీని కోసం మరికొన్ని పార్కులు అవసరం. ప్రభుత్వం హిమాయత్సాగర్ సమీపంలోని కొత్వాల్గూడలో ఒక పర్యావరణ పార్కును ప్రతిపాదించింది. పార్క్ యొక్క ప్రధాన లక్షణాలు బటర్ఫ్లై పార్క్, గ్రామీణ గుడిసెలు, ల్యాండ్స్కేప్డ్ గ్రీనరీతో కూడిన పర్వత బైకింగ్ ట్రాక్లు. పట్టణీకరణ అనేది వ్యవసాయేతర రంగంలో ఉపాధిని పెంచడం మరియు సంబంధిత ఉన్నత సాంకేతికత ఆదాయ స్థాయిలతో మాత్రమే కాకుండా, అభివృద్ధి ప్రజల జీవన నాణ్యత వ్యాప్తి చేయడానికి, ఆర్థిక సామాజిక రెండింటిలోనూ పట్టణ మౌలిక సదుపాయాలు సమానం కావాలి. ఈ సందర్భంలో, పట్టణ కేంద్రాలు జాతీయ ప్రాంతీయ అభివృద్ధిలో సానుకూల పాత్ర పోషిస్తాయని ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని కూడా అందించడంతోపాటు పట్టణాభివృద్ధి సంబంధించినది. హైదరాబాద్ను ముందస్తుగా పాదచారులకు అనుకూలమైన నగరంగా మార్చడంలో భాగంగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపాదించిన 22 ఫుట్ ఓవర్ బ్రిడ్జలో ఎనిమిది పనులు ప్రారంభమయ్యాయి మరియు మిగిలిన 14 పనులు జరుగుతున్నాయి. రూ.75.65 కోట్లతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులు తుదిదశకు చేరుకున్నప్పటికీ, ప్రస్తుతమున్న ఎఫ్ఓబీలను వినియోగించే వారు తక్కువేనన్నది వాస్తవం. నగరంలో బ్రిడ్జిలు ఫ్లైఓవర్ నిర్మాణం నత్తనడగా సాగుతున్నాయి. ఉప్పల్ నుండి మేడిపల్లి బ్రిడ్జి, ఆరాంఘర్ నుండి జూ పార్క్ వరకు, రామంతాపూర్ బ్రిడ్జి,



సంతోష్ నగర్ మలక్ పేట బ్రిడ్జి, సుచిత్ర కొంపల్లి బ్రిడ్జి పనులు మరచి పోయినట్టున్నారు. ఆరు సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు కాంట్రాక్టర్లు మారి అంచనాలు మారి ప్రభుత్వాలు మారి తప్పు మాది కాదని తప్పించుకుంటున్నారు. ట్రాఫిక్ జాం , ప్రమాదాలు నిత్యకృత్యం అయ్యాయి. ప్రజలు అలవాటు పడ్డారు. నగరంలో నలభై శాతం రోడ్లు డ్రైనేజీ నీటితో తడిసి ముద్దవుతుంది. రోడ్లపై నుంచి డ్రైనేజీ నీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చాలా పోష్ లొకాలిటీ అలాగే గ్రీన్ ఛాలెంజిలో ఉత్తమ కాలనీలుగా గుర్తింపు పొందిన కాలనీలు సైతం డ్రైనేజీ కంపుతో సతమతమవుతున్నారు. నలభై ఏళ్ల క్రితం వేసిన పైపులైన్ వాటి మీద పెద్ద పెద్ద చెట్లు, చెట్ల వేర్లు డ్రైనేజీ పైప్ లైన్ ధ్వంసం అయిన ఆనవాళ్లు చాలా చోట్ల ఉంది. సైనిక్ పురి, వాయుపురి, పెద్ద భవంతులు విశాలమైన రోడ్లపై మురుగు నీరు ధారావాహికంగా ప్రవహిస్తున్నా, సామాజిక మాధ్యమాల ద్వారా పోస్టులు పెట్టిన జిహెచ్ఎంసి, సీవేజ్ బోర్డు అధికారులు చలనం లేదు. ఏయస్ రావు నగర్, మహాత్మా గాంధీ బస్తీ, మౌలాలీ, రాధిక దగ్గర మురుగు నీరు మోకాలి లోతు వెళుతున్నా, మ్యాన్ హోల్ ధ్వంసం అయి రోడ్లు గుంతలుగా మారింది. నాలుగు కర్రలు నాటి ప్లాస్టిక్ బాక్సులు పెట్టి హెచ్చరిక బోర్డు పెడుతున్నారు. శాశ్వత పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేద్దామన్న స్పృహ స్థానిక నాయకులకు కార్పొరేటర్లకు లేకుండా పోయింది. పెరిగిన జనాభాకు అనుగుణంగా పాత డ్రైనేజీ పైపులైన్ సామర్థ్యం సరిపోకపోవడంతో తరుచూ మ్యాన్హోల్స్ పొంగి మురుగు రోడ్లపై పారుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీటి సమస్య వల్ల దుర్వాసన, దోమలు వృద్ధి చాలా అవస్థలు పడ్డారు. డ్రెయినేజీ చాంబర్ నుంచి మరుగునీరు ప్రవహిస్తూ రోడ్డు పై వెళుతున్న పాదచారుల పై పడుతున్నది. ఇదే రహదారిలో వాకింగుకు వస్తూ ఆ డ్రైనేజీ నీటిలో నడుస్తూ అపవిత్రం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహాలకు సంబంధించిన డ్రైనేజీ నీరు చాంబర్ ద్వారా పొంగి రోడ్డుపై ప్రవహిస్తుండడంతో దుర్వాసనతో కంపుకొడుతుందని స్థానికులు వాపోతున్నారు. ఈ డ్రైనేజీ నీటి పారుదలతో పందుల సంచారం, ఈగలకు, దోమలకు నిలయంగా మారింది. ఇప్పటికైనా సీవేజి అధికారులు, మునిసిపల్ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకొని డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా పునరుద్ధరించాలని, రోడ్డు పైకి నీరు చేరకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలి.

# అయోమయంలో తెలంగాణ నిరుద్యోగులు

బి పుల్లెంల గణేష్
9553041549

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నదే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నీళు ,,నిధులు,నియామకాల్లో మోసపోతున్నామని ఇందులో నీళ్లు, నిధుల విషయాన్ని కాసేపు పక్కన పెడితే నేడు తెలంగాణలో తాజాగా జరుగుతున్న నియామకాల కారణంగా నిరుద్యోగులు తీవ్ర భావోద్వేగం లో ఉంటూ అయోమయానికి గురవుతున్నారని నేటి పరిస్థితులు కళ్ళ ముందు కనబడతా ఉన్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే ఇంటింటికి ఉద్యోగం ఇప్పించే బాధ్యత నాదని అమలుకు నోచుకొని ఎన్నో హామీలు ఇచ్చి తెలంగాణ సాధించుకున్న మొదటి క్రమంలోనే పదేళ్లు కేసీఆర్ పరిపాలించారు కానీ ఎవరు ఊహించనట్టు ఉద్యమ నాయకుడు పాలకుడు అయినప్పటికీ కెసిఆర్ చేత నిరుద్యోగులు మోసపోయిన విషయం జగమెరిగిన సత్యం. కెసిఆర్ ప్రభుత్వం వలే నిరుద్యోగులకు అన్యాయం చేయమని నిరుద్యోగుల సానుభూతితోనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు.

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన మూడు నెలలకె గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వెలువడిన నోటిఫికేషన్ లో పరీక్షలు రాసిన పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై మరియు గురుకుల ఉపాధ్యాయ పోస్టులతో కలిపి దాదాపు 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని చెప్తున్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన 5000 తో కూడిన డీఎస్సీ నోటిఫికేషన్ కి మరో 5 వేల పోస్టులను కలిపి దాదాపు 11062 డిఎస్సి పోస్టులు వేసినట్టు నిరూపన అవుతున్నది.అయితే రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తదనంతరమే 25 వేల తో కూడిన మెగా డీఎస్సి వేస్తామని హామీ ఇచ్చారు

కాబట్టి నాడు టిపిసిసి గా నేటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన 25 వేల డీఎస్సీ పోస్టులు వేయాలని నిరుద్యోగులు అభ్యర్థిస్తున్నారు.అంతే కాకుండా స్పెషల్ బీఎడ్ చేసిన నిరుద్యోగులు వేళల్లో ఉన్నారు కాబట్టి రిహాబిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకారం ప్రతి ప్రభుత్వ స్కూల్లో స్పెషల్ బీఎడ్ చేసిన వారు ఉపాధ్యాయులుగా ఉండాలి అందుచేత స్పెషల్ బీఎడ్ చేసిన వారి కోసం ఎక్కువ మోతాదులో పోస్టులు వెయ్యాలని అభ్యర్థిస్తున్నారు.రాష్ట్రంలో తాజాగా మోతిలాల్ నాయక్ అనే నిరుద్యోగ జెఏసి నాయకుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఐన నిరుద్యోగులకి తక్షణమే తగిన న్యాయం చేయాలని ఆమరణ నిరాహార దీక్షకి సిద్ధపడి హైదరాబాదులోని గాంధీ ప్రభుత్వ దవాఖాన లో ట్రీట్మెంట్ పొందుతు 9 రోజుల కఠోర నిరసన దీక్ష తర్వాత అనారోగ్య అత్యవసర పరిస్థితుల దృష్ట్యా నిన్ననే దీక్ష విరమించడం జరిగింది.మోతిలాల్ నాయక్ మరియు వివిధ నిరుద్యోగ జెఏసి నాయకుల డిమాండ్లలలో ముఖ్యమైనవి ఏంటంటే గ్రూప్ 1 మెయిన్స్ ఎలిజిబిలిటీ 1:100 కు పెంచాలని, గ్రూప్ 2 లో రెండు వేలు, గ్రూప్ 3 లో మూడు వేల ఉద్యోగాలు కలపాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, 25 వేల పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించాలని, గురుకుల టీచర్ పోస్టులు బ్యాక్ లాగ్ పెట్టకూడదని, నిరుద్యోగులకు నాలుగు వేల భృతి మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 7 నెలల నిరుద్యోగ భృతి బకాయిలు చెల్లించాలని నిరుద్యోగ జాక్ నాయకులు కోరుతున్నారు.

ఏది ఏమైనాప్పటికీ అటు ప్రభుత్వాలకి చిత్తశుద్ధి లేక నిరుద్యోగుల డిమాండ్లని నిరవేర్చుకోవడంలో భాగంగా నిరసన కార్యక్రమాలు తెలపడం లో సమయం వృధా అవుతుండటం తో పోయిన నెల గ్రూప్ 1 ప్రిలిమ్స్ రాసి ఈ నెల 18 నుండి వచ్చే నెల 5 వరకు డిఏస్సి పరీక్షలు ఉండటంతో ఈ డీఎస్సీ పరీక్ష మూడు నెలలు పాటు పోస్ట్ ఫోన్ చేస్తారో లేదో అని భావోద్వేగానికి,అయోమయానికి గురి అవుతూన్నారు. అంతిమంగా నిరుద్యోగులు ఆశించేది ప్రభుత్వాలు మారిన నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు రావట్లేదని కాబట్టి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మోసపోయిన నిరుద్యోగులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐన ప్రణాళిక బద్ధంగా జాబ్ క్యాలెండర్ వేసి ప్రభుత్వంలో ఉన్న కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఉద్యోగ ఖాళీలు ఏలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా నియమాకాలు చేపట్టాలని నిరుద్యోగుల ఆవేదన.

అంతేకాకుండా కెసిఆర్ ప్రభుత్వం చేత మోసపోయిన లక్షలాది నిరుద్యోగులు రేవంత్ రెడ్డి నేతత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మోసపోతే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో సమానమైన భారీ స్థాయిలో పోరాటలు చేస్తామని నిరుద్యోగులు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిస్తూ సత్వరమే తమకి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఐతే నిరుద్యోగ జేఏసీ నాయకులు చేస్తున్న పోరాటానికి ముందుగా మద్దతు తెలిపిన పార్టీ ధర్మ సమాజ్ పార్టీ మరియు దాని అనుబంధ ఉద్యార్థి విభాగ సంఘం ఐన ధర్మ స్టూడెంట్ యూనియన్,

కాగా తొమ్మిది రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసి నిన్న దీక్ష విరమించిన తర్వాత నిరుద్యోగ జెఏసి నాయకుడు మోతిలాల్ నాయక్ మరియు నిరుద్యోగ జెఏసి నాయకులు ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా డా. విశారదన్ మహారాజ్ కూడా నిరుద్యోగ జేఏసీ నాయకులు చేస్తున్న పోరాటాలకి 30 లక్షల మంది పైగా ఉన్న నిరుద్యోగుల జీవితాలు బాగుపడాలని మద్దతు తెలిపి భవిష్యత్తులో నిరుద్యోగ జెఏసి



నాయకుల ఏలాంటి కార్యక్రమాలు చేపట్టిన ధర్మ సమాజ్ పార్టీ మరియు పార్టీ అనుబంధ సంఘాల మద్దతు ఇస్తామని ఆయా పోరాటాలను ముందుండి నడిపిస్తామని హామీ ఇచ్చారనే విషయాన్ని యావత్ తెలంగాణ నిరుద్యోగ సమాజం గ్రహించాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## చంద్రబాబు, రేవంత్‌ల బంధంపై డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై సర్వాత్ర ఆసక్తి నెలకొంది. ఈనెల 6వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. అయితే గురుశిష్యులు భేటీ కాబోతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి గురుశిష్యులు కాదని.. సహచరులని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని రేవంత్ చాలా సార్లు చెప్పారన్నారు. చంద్రబాబు ఏపీ సీఎం, రేవంత్ తెలంగాణ సీఎం అని తేల్చిచెప్పారు. చంద్రబాబు, రేవంత్ గురుశిష్యులు అనే వారివి అవగాహనలేని మాటలని కొట్టిపారేశారు. పదేండ్ల పెండింగ్ సమస్యలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తారని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఏడు మండలాలు పోవడానికి కారణం బీఆర్ఎస్, బీజేపీనే అని వ్యాఖ్యలు చేశారు. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలని డిమాండ్ చేశారు.

విభజన చట్టంలో ఏడు మండలాల ప్రస్తావన లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆర్డినెన్సుతో ఏడు మండలాలను ఏపీలో కలిపారని చెప్పుకొచ్చారు. ఏడు మండలాల కోసం పోరాటం చేస్తానని అసెంబ్లీలో చెప్పిన కేసీఆర్ ఏమయ్యారని ప్రశ్నించారు. కేబినెట్ విస్తరణపై పూర్తిగా అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. పీసీసీ నూతన చీఫ్ విషయంలో కసరత్తు కొనసాగుతుందన్నారు.

త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని వెల్లడించారు. పదిహేనేండ్లు తామే అధికారంలో ఉంటామని చెవుతున్న కేసీఆర్ వి కల్లిబొల్లి కబుర్లే అంటూ విమర్శించారు. రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని.. వుట్టింది బతకడానికి... చావడానికి కాదని అన్నారు. ఆత్మహత్య వెనుక ఎవరున్నారనే దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఆత్మహత్య వెనక ఎవరున్నా విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. హరీష్ రావు కల్లిబొల్లి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తప్పిదాలు ఆయన్ని వెంటాడుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



# మణిపూర్‌పై రాజకీయాలు ఆపండి



● విపక్షాలపై ప్రధాని మోడీ ధ్వజం ● హింసాత్మక ఘటనలు తగ్గుముఖం పట్టాయి ● కాంగ్రెస్ హయాంలో మణిపూర్‌లో 10 సార్లు రాష్ట్రపతి పాలన ● రిమోట్ ప్రభుత్వాన్ని నడపడం కాంగ్రెస్‌కు అలవాటు ● దేశ ప్రజలు మమ్మల్ని పెద్దమనసుతో ఆశీర్వదించారు ● రాబోయే ఐదేళ్లలో మరిన్ని నిర్ణయాలు మరింత అభివృద్ధి ● రాజ్యసభలో ప్రధాని మోడీ

డిల్లీ: మణిపుర్ అంశంపై పార్లమెంట్లో చర్చ జరపాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తోన్న వేళ ప్రధానమంత్రి నరేంద్రమోదీ దీనిపై స్పందించారు. ఆ ఈశాన్య రాష్ట్రంలో శాంతి స్థాపనకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. దీనిపై రాజకీయాలు చేయొద్దంటూ విపక్షాలకు హితవు పలికారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మోదీ రాజ్యసభలో సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా మణిపుర్ అంశాన్ని ప్రస్తావించారు.

మణిపుర్లో సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు మా ప్రభుత్వం అన్నివిధాలా ప్రయత్నాలు చేస్తోంది. అక్కడ జరిగిన అల్లర్లపై ఇప్పటివరకు 11,000 ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయి. 500 మందికి పైగా ఆందోళనకారులను అరెస్టు చేశారు. ఆ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు తగ్గుముఖం పడుతున్నాయి. స్కూళ్లు, కాలేజీలు, ఆఫీసులు మళ్లీ తెరుచుకుంటున్నాయి. కేంద్ర మంత్రి కొన్ని వారాల పాటు అక్కడే ఉన్నారు. ప్రస్తుతం అక్కడ వరదలు తలెత్తగా.. సహాయం నిమిత్తం రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాం అని మోదీ వెల్లడించారు.

ఈ సందర్భంగా విపక్షాలపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ హయాంలో మణిపుర్ లో 10 సార్లు రాష్ట్రపతి పాలన విధించారని గుర్తుచేశారు. ఈ అంశంపై రాజకీయాలు చేయడం ఆపాలని అన్నారు. ఇలాంటి విద్వేష రాజకీయాలను ఏదో ఒక రోజు మణిపుర్ ప్రజలు తిరస్కరిస్తారని కాంగ్రెస్ను హెచ్చరించారు.

తమ విజయాన్ని చూసి కాంగ్రెస్ ఓర్వలేకపోతోందని.. దేశ ప్రజలు మమ్మల్ని పెద్దమనసుతో ఆశీర్వదించారంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమపై విప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టారని.. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే తనలాంటి సామాన్యులు పార్లమెంట్ దాకా రాగలుగుతున్నారన్నారు. రాజ్యాంగం అంటే ఆర్టికల్స్ సమ్మిళితం మాత్రమే కాదు.. రాజ్యాంగంలో ప్రతీవాక్యం మహత్తరమైనది.. రాజ్యాంగం మనందరికీ మార్గదర్శకం అంటూ పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి విలువైనదని.. దీపస్తంభంలా పనిచేస్తుందన్నారు. నవంబరు 24న రాజ్యాంగ దినోత్సవాన్ని జరువుకోవాలని నిర్ణయించినప్పుడు ఇక్కడ రాజ్యాంగాన్ని ప్రదర్శిస్తున్న వారు వ్యతిరేకించారంటూ విపక్షాలపై మండిపడ్డారు. ఈ ఎన్నికల ఫలితాలు పదేళ్ల ప్రగతికి నిదర్శనమే కాదు.. రాబోయే కాలంలో జరిగే అభివృద్ధికి ఈ ఫలితాలు సంకేతమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకుంటామని.. రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ప్రతి ఒక్కరిపై ప్రభావం చూవుతుందని.. ప్రతి తరగతికి అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇది మాత్రమే కాదు, మూడవ స్థానానికి రావడం ప్రపంచ స్థాయిలో అపూర్వమైన మార్పులను కూడా తీసుకువస్తుందన్నారు.

ప్రభుత్వంపై కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారని.. రిమోట్ ప్రభుత్వాన్ని నడపడం కాంగ్రెస్కు అలవాటు అంటూ ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఆటో మోడ్ ప్రభుత్వాన్ని కోరుకుంటోంది.. రిమోట్ ప్రభుత్వాన్ని నడపడం ఆ పార్టీకి అలవాటైందంటూ చురకలంటించారు.

పెద్దల సభను విపక్షాలు అవమానిస్తున్నాయని.. ఓడించినా వారి బుద్ధి మారలేదని మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. 140 కోట్ల భారతీయులను విపక్షం మోసం చేసిందన్నారు. చర్చలో పాల్గొనే ధైర్యం లేక విపక్షాలు వాకౌట్ చేశాయని ఫైర్ అయ్యారు. నిజాలు చెబుతుంటే విపక్షాలు ఓర్వలేకపోతున్నాయని తెలిపారు. పంటల కొనుగోళ్లలో ఎన్నో రికార్డులు సృష్టించామన్నారు. లో కూడా రికార్డు కొనుగోళ్లు జరిగాయని.. రైతులకు సాధికారత కల్పించేందుకు కృషి చేస్తున్నామని మోదీ తెలిపారు. రైతు సంక్షేమమే మా ప్రణాళికలో ప్రధానాంశమని.. రైతులను ఇబ్బందులకు గురిచేయడానికి తాము ఎప్పుడూ అనుమతించలేదంటూ పేర్కొన్నారు.

విపక్షాలపై చైర్మన్ ధన్కర్ ఫైర్..

రాజ్యసభలో ప్రధాని మోదీ విపక్షాల నినాదాల మధ్యనే ప్రసంగించారు.. అబద్దాలను చెప్పొద్దని.. తమను మాట్లాడనివ్వాలని విపక్షసభ్యులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో విపక్షాలు మోదీ ప్రసంగిస్తుండగానే వాకౌట్ చేశారు. కాగా.. విపక్షాల వాకౌట్, సభ్యుల తీరుపై రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి ధన్కడ్ సైతం ఆగ్రహం వ్యక్తంచేశారు. విపక్షాలు రాజ్యాంగాన్ని అవమానిస్తున్నాయని.. ఇకనైన తీరును మార్చుకోవాలని సూచించారు.

బెంగాల్ మూకదాడి ఘటన దిగ్భ్రాంతికరం..

ఈసందర్భంగా ఇటీవల పశ్చిమ బెంగాల్లో ఓ జంటపై జరిగిన మూకదాడి ఘటనను ప్రధాని ప్రస్తావించారు. నడి రోడ్డుపై ఓ మహిళను దారుణంగా కొట్టిన వీడియోలు సోషల్మీడియాలో కన్పించాయి. ఆ అన్యాయాన్ని అందరూ కళ్లప్పగించి చూశారే తప్ప.. ఆ సోదరికి సాయం చేసేందుకు ఎవరూ ముందుకురాలేదు. దీనిపై విపక్షాలు మాత్రం మౌనంగా ఉన్నాయి. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రతిపక్షాల వైఖరి ఆందోళన కలిగిస్తోంది అని మోదీ దుయ్యబట్టారు.

నీట్ లీకేజీ బాధ్యులను వదిలిపెట్టం..


ఇక, నీట్ పీజీ పరీక్షలో పేపర్ లీకేజీ అంశంపై మోదీ స్పందిస్తూ.. పేపర్ లీక్ అంశాన్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు. దీనిపై రాజకీయాలకు అతీతంగా చర్చ జరగాలి. దురదృష్టవశాత్తూ ప్రతిపక్ష సభ్యులు దేశ యువత భవిష్యత్తుపై రాజకీయాలు చేస్తున్నాయి. నీట్లో అక్రమాలకు పాల్పడినవారిని ప్రభుత్వం వదిలిపెట్టదు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ప్రధాని తెలిపారు.

# చేనేత సమస్యలు పరిష్కరిస్తాం



● అన్ని బకాయిలు త్వరలోనే చెల్లిస్తాం ● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చేనేత సమస్యలు పరిష్కరిస్తామని చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. బుధవారం సచివాలయంలో బుధవారం వ్యవసాయ మార్కెటింగ్ , సహకార,చేనేత, జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను పద్మశాలి సంఘ , చేనేత కార్మిక సంఘం నాయకులు గడ్డం జగన్నాథం , కమర్థవు మురళి , చెరుపల్లి సీతారాములు , అవ్వారి భాస్కర్ , కూరపాటి రమేష్ , మండల శ్రీరాములు చేనేత సహకార సంఘాల నాయకులూ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి వర్యలకు చేనేత, జౌళీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ కు సంఘాల నాయకులు చేనేత సహకార సంఘాల మరియు మరమగ్గాల రంగాలకు సంభందించిన సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రాథమిక చేనేత సహకార సంఘాలలోని వస్త్ర నిల్వలను , ప్రభుత్వ శాఖలకు సప్లై చేసే వస్త్రంతో పాటుగా షోరూం లలో అమ్మబడే వస్త్రాలను కూడా కొనుగోలు చేయవలసిందిగా మరియు మరమగ్గాల సంఘాల నుంచి వస్త్ర నిల్వలను కొనుగోలు చేయాలనీ ఇప్పటి వరకు ఉన్న బకాయిలను త్వరితగతిన చెల్లించాలని, అలాగే నేతన్న భీమా , పావలా వడ్డీ ,నేతన్నకు చేయూత మరియు యార్న్ సబ్సిడీ , వర్కర్ టు ఓనర్ పథకాలను కొనసాగించాలని వాటికి సంభందించిన బకాయిలను కూడ విడుదల చేయవలిసిందిగా మంత్రి గారిని కోరడం జరిగినది.అంతేకాకుండా క్యాష్ క్రెడిట్, చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు మాఫీ చేయాలనీ, నేతన్న భీమా ను 59 సంవత్సరాల దాటినా వారికి కూడా వర్తింప చేయాలనీ , అంతేకాకుండా జర్నలిస్టులకు ఉన్న విధంగా జర్నలిస్ట్ వెల్ఫేర్ ట్రస్ట్ ఏర్పాటుచేసి దానిద్వారా 59 సంవత్సరాలు పైబడిన వారందరికీ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందించొచ్చు అని తెలిపారు.పాథమిక చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరిపించాలని, టెస్కో ద్వారా ఆంధ్రప్రదేశ్ లో కూడా షోరూంలు ఏర్పాటు చేయాలనీ , జనతా చీరలు మరియు ధోతుల పంపిణి పథాకాన్ని ప్రవేశ పెట్టాలని,యార్న్ డిపో ని ఏర్పాటు చేయాలనీ , మంత్రి వర్యులను కోరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేనేత కార్మికుల్ని పట్టించుకోలేదని కానీ మా ప్రభుత్వం వచ్చిన తరువాత చేనేత కార్మికుల మరియు మరమగ్గాల కార్మికులకు దీర్ఘకాలిక లబ్ది చేకూర్చే పథకాల కొసం చర్యలు తీసుకుంటున్నామని కార్మికుల అందరికి నిరంతరాయంగా చేతి నిండా పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చేనేత, మరమగ్గాల కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి నేత, మరమగ్గాల రంగాలకు అన్ని విధాల మేలు జరిగేటట్లు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వర్యులు తెలిపారు. నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని ప్రభుత్వ శాఖల వారు టెస్కో ద్వారా వస్త్రములను కొనుగోలు చేయుటకు జీవో ద్వారా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి వర్యులు తెలిపారు . ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా రూ . 250. 00 కోట్ల విలువైన ఆర్డర్లు టెస్కో కు వస్త్ర సరఫరా కోసం రావడం జరిగిందని, టెస్కో నుండి వస్త్ర సరఫరాకు ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు తగిన ఉత్పత్తి ప్రణాళికను ఇవ్వడం జరిగిందని దీని ప్రకారం ఖరీదు చేయడం జరుగుతుందని, దీని వల్ల నేత కార్మికులకు చేతి నుండి పని దొరుకుతుందని మంత్రి వర్యులు తెలిపారు. నేత కార్మికులు నిరుత్సాహనికి గురికావద్దని, ప్రభుత్వం ఎప్పుడు నేత కార్మికులకు అండగా ఉంటుందని మంత్రి వర్యులు తెలిపారు. గత ప్రభుత్వం 2018 లో 10% యార్న్ సబ్సిడి పథకాన్ని ప్రకటించి నిధులు మంజూరు చేయకపోవడం వలన మరమగ్గాల కార్మికులు ఇబ్బందులకు గురయ్యారు. అయినప్పటికీ రూ. 37. 09 కోట్ల 10% యార్న్ సబ్సిడీ బకాయిలను టెస్కో ద్వారా విడుదల చేయడం జరిగింది . దీని ద్వారా మెజారిటీ పవర్ లూమ్ కార్మికులకు (5375 ) లబ్ది చేకూరిందని మంత్రి వర్యులు తెలిపారు. మరమగ్గాల మీద నేసిన వస్త్రముల కొనుగోలుకు సంబంధించిన గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలలో రూ .123. 22 కోట్లను మా ప్రభుత్వం వచ్చిన తరువాత విడుదల చేయడం జరిగిందని మంత్రి వర్యులు తెలిపారు. గతంలో పాథమిక చేనేత సహకార సంఘాల నుండి కొనుగోలు చేసిన వస్త్రములకు సంభందించిన బకాయిలను బి ఆర్ స్ ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడం వలన చేనేత కార్మికులకు నిరంతరం పని కల్పించుటకు ప్రాథమిక చెనేత సహకార సంఘాలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగినది . ఇట్టి సమస్యను పరిష్కరించుటకు 135 ప్రాథమిక చెనేత సహకార సంఘాలకు చెల్లించాల్సిన బకాయిలు మొత్తం రూ. 59.00 కోట్ల నిధులను మా ప్రభుత్వం విడుదల చేయడం జరిగినది . దీని వలన కార్మికులకు నిరంతరం పని కల్పించుటకు సంఘాలకు వీలు పడుతుంది . మా ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి వర్యులు తెలిపారు. ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ప్రాథమిక చేనేత సహకార సంఘాల ద్వారా ఉత్పత్తి అయ్యే వివిధ రకాల వస్త్ర ఉత్పత్తులకు మార్కెట్ లో డిమాండ్ కల్పించే విధముగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వర్యులు తెలిపారు, సంఘాలు మార్కెట్ డిమాండ్ కి అనుగుణంగా మార్కెట్లో పోటీ పడే విధముగా నాణ్యమైన వస్త్రములను ఉత్పత్తి చేయాలనీ మంత్రి వర్యులు కోరారు . చేనేత మగ్గాల ఆధునీకరణ పథకం కింద రాష్ట్రంలోని అన్ని గుంత మగ్గాలను ఆధునీకరించటానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వర్యులు తెలిపారు. నేత రంగానికి సంబదించిన పాత బకాయిలు అన్నింటిని పూర్తిగా చెల్లించుటకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చేనేత మరియు మరమగ్గాల రంగాల అభివృద్ధికి సంక్షేమానికి సహకార సంఘాల నాయకులు, ఇతర పెద్దలు తగిన సహకారం అందించాలని మంత్రి వర్యులు కొరారు. నేత కార్మికులకు సంభందించిన సమస్యలను పూర్తీ స్థాయిలో పరిష్కారం చేయడానికి మా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని ప్రస్తుత సమస్యలను పరిష్కరిస్తూనే, తాత్కాలిక ప్రయోజనం కంటే నేత కార్మికులకు దీర్ఘకాలిక లబ్ది చేకూర్చే విధంగా నిరంతరం ఉపాధి దొరికేటట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వర్యులు పేర్కొన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు నేతన్నలు మరియు రైతన్నలు దురదృష్టవశాత్తూ ఏ కారణము చేతనైన మరణిస్తే వాటిని ఆత్మహత్యలుగా చిత్రీకరించి కుటిల రాజకీయాలకు పాల్పడుతున్నారు. వారి ప్రవర్తన మొగుడిని కొట్టి మొగసాలకి ఎక్కినట్టుంది అట్లాంటి సంఘటనలకు గత ప్రభుత్వ విధానలే కారణం తప్ప ఈ ప్రభుత్వము కాదు. అధికారాన్ని కోల్పోయి అసహనంతో రాజకీయ పార్టీలు ప్రవర్తిస్తూన్నాయి. రైతన్నల, నేతన్నల ఆత్మస్థైర్యాని దెబ్బతీసే విధమగా చేసే వారి ప్రయత్నాలు ఎన్నటికీ ఫలించవు. ఆ సంఘటనల పూర్వపరాలు తెలుసుకోకుండా టి.వి ఇతర ప్రచార సాధనాలలో ప్రచారం చేయడం వల్ల మీకు లబ్ది చేకూరుతుంది అనుకోవడం భ్రమ మాత్రమే, నిన్న ప్రొద్దుటూరు, ఈ రోజు సిరిసిల్ల విషయం కావొచ్చు పూర్వాపరాలు తెలుసుకోకుండా సమాజాన్ని తప్పుదోవ పట్టించడం సమంజసం కాదన్నారు.



## టిపిసిసి అధ్యక్షుడి నియామకం తాత్కాలికంగా వాయిదా

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నేతల మధ్య కుదరని ఏకాభిప్రాయం పరస్పర అంగీకారం అనంతరమే అధ్యక్షుడి నియామకం జరుగుతుందని ఢిల్లీ వర్గాలు తెలియజేస్తున్నాయి. రేసులో మంత్రులు, ఎంపీలు, మాజీ ఎంపీ, ఇతర నేతలు ఉండడంతో తాత్కాలికంగా వాయిదా తెలిసింది.

తెలంగాణ కొత్త అధ్యక్షుడి నియామకం తాత్కాలికంగా వాయిదా పడింది. పార్టీ నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎంపిక ప్రక్రియను ఏఐసీసీ వాయిదా వేసినట్లుగా తెలుస్తోంది. ఈ విషయమై వారం రోజుల్లో మరోసారి చర్చించాలని నిర్ణయించారు. కాంగ్రెస్ అగ్రనేతల పరస్పర అంగీకారం అనంతరం టీపీసీసీ అధ్యక్షుడిని నియమించనున్నారు. పీసీసీ పదవి కోసం మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, ఎంపీలు బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తదితరులు ప్రయత్నిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క కూడా ఈ పదవి కోసం అధిష్ఠానం వద్ద అడుగుతున్నారని సమాచారం.

# కాంగ్రెస్ హామీ ఇచ్చిన 6 గ్యారంటీలు ఎప్పుడు పూర్తి చేస్తారు

● కాంగ్రెస్ పార్టీకి మేనిఫెస్టో మీద గౌరవం లేదు ● అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిన సమస్యలు పరిష్కారం కాలేదు ● 30 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు ఎప్పుడు పూర్తి చేస్తారు ● ప్రకటించిన కొత్త వ్యవసాయ విధానం ఎప్పుడు అమలు చేస్తారు ● సీఎం ఎక్కడికి వెళ్లినా దేవుళ్ళపై ఒట్టు వేసి రైతు రుణమాఫీ చేస్తామంటారు ● శివుడి పేరుతో రాహుల్ రాజకీయం చేస్తున్నారు ● కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను మరిచి ప్రజలను మోసం చేస్తుంది ● ఎంపీ రఘునందన్ రావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల హామీ మరిచిపోయిందా అని బిజెపి ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ తెలంగాణలో అధికారం కోసం గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా డిసెంబర్ 9వ తేదీన నుండిరూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా ఇస్తామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వాన్ని కూడా రాష్ట్రానికి తీసుకొచ్చి వరంగల్ డిక్లరేషన్, రైతు డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్ల పేరు మీద అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు కేసీఆర్ ప్రభుత్వం అవినీతి చేసిన లక్షల కోట్ల రూపాయలను వసూల్ చేసి హామీలు అమలు చేస్తామని చెప్పారని, నోటికి ఏది వస్తే అది మాట్లాడి అధికారంలోకి వచ్చి 7నెలలు పూర్తవుతుంటే ఇప్పుడు కమిటీలు, కమీషన్ల పేరు మీద కాలయాపన చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, పెట్టుబడులకు పైసలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

ఉపముఖ్యమంత్రి నాయకత్వంలో ఒక కమిటీ వేసి విచారణ చేయాలని రేవంత్ రెడ్డికి ఇప్పుడు గుర్తుకు వచ్చిందా..??

రాహుల్ గాంధీ పార్లమెంటులో శంకరుడి ఫోటో పట్టుకొని అభయముద్ర, అభయహస్తం అని ముచ్చట చెప్పిర్రు.

కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన వరంగల్ రైతు డిక్లరేషన్ లోని అభయహస్తంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, ఎకరాకు రూ.15వేల రైతు భరోసా, కౌలు రైతులకు రూ.12వేలు, మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించడం, పంటల భీమా, అన్ని పంటలకు మెరుగైన గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పారు.రైతు కమీషన్, కొత్త వ్యవసాయ విధానం ఏర్పాటు చేస్తామని చెప్పిర్రు. వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తమని చెప్పారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు వాళ్ళిచ్చిన ఎన్నికల మేనిఫెస్టో మీదనే గౌరవం లేదు. తొలుత రైతు రుణమాఫీ అని చెప్పిర్రు. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రితో, ఇంకో నలుగురు మంత్రులతో కమిటీ వేసిర్రు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు నెలలోగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఏ నెలనో చెప్పలేదు.

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడికి పోతే అక్కడి



దేవుడి మీద ఒట్టేసి అగస్టు 15లోగా రూ.2లక్షల రుణమాఫీ చేస్తా అని కొత్త మాట చెప్పారని, అర్హులైన ప్రతీ రైతుకి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటినయ్...చేతలు తంగేళ్లు దాటుతలేవు.న్న ఖమ్మం జిల్లాలో ఒక రైతు తన భూమిని కొందరు కాంగ్రెస్ నాయకులు కబ్జా చేస్తున్నారని ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదానీ పేరు తప్ప ఇంకోటి రాదు.. పాతబస్తీలో కరెంటు బిల్లులు వసూలు చేయడం తెలంగాణ ప్రభుత్వంతో అయితలేదా..?? తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, ఆకాంక్షలు నిలబెట్టడానికి భారతీయ జనతా పార్టీ ఎంపీలందరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## కేసీఆర్‌కు మరో షాక్.. పార్టీని వీడిన సీనియర్ నేత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీకి వరస షాక్లు తగులుతూనే ఉన్నాయి. ఒక్కో ఎమ్మెల్యే కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. సీనియర్ నేత కే కేశవరావు బీఆర్ఎస్ పార్టీని వీడారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కేశవరావును ఖర్గే పార్టీలోకి ఆహ్వానించారు. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ దీపదాస్ మున్షి సమక్షంలో కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన కూతురు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ఇదివరకే కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మరో 20 మంది సిద్ధంగా ఉన్నారని దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అదే జరిగితే బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్ పార్టీలో విలీనం అవడం ఖాయం అవుతుంది.

### కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో సమావేశమైన ఈటల

## కంటోన్మెంట్ సమస్యలపై చర్చలు



న్యూ ఢిల్లీ, బ్యూరో ప్రతినిధి; భారత రక్షణ శాఖ మంత్రివర్యులు రాజ్ నాథ్ సింగ్ తో పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ భేటీ అయ్యారు. కంటోన్మెంట్ భూములు, ఉద్యోగుల విషయంపై చర్చించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేస్తున్న నేపథ్యంలో పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ ఈటల రాజేందర్. దేశంలో ఉన్న 62 కంటోన్మెంట్ బోర్డులను విలీనం చేస్తున్న నేపథ్యంలో కీలక అంశాలపై స్పష్టత కోరారు. ముఖ్యంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఈటల రాజేందర్ వాటిపై స్పష్టత ఇవ్వాలని, ఏ ఒక్కరూ నష్టపోకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ బోర్డు ఎంప్లాయిస్ యూనియన్ ఇచ్చిన వినతి పత్రాన్ని కేంద్రమంత్రికి అందజేశారు.పే స్కేలు, సర్వీస్ కండిషన్స్ విషయంలో కంటోన్మెంట్ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరారు. కారుణ్య నియామకాల్లో 5 % పర్సెంట్ వెకన్సీ విధానం కాకుండా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న 125 కంటోన్మెంట్ ఉద్యోగుల కుటుంబాలకు అందరికీ కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వీరిలో ఎక్కువమంది సఫాయి కర్మచారి పనులు చేసే వారున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు సంబంధించిన వారు ఉన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సేవ చేసినవారు ఉన్నారు. ఎక్కువ మంది కొవిడ్ సమయంలో సేవలు అందించి చనిపోయారు కాబట్టి మానవతా కోణంలో ఆలోచన చేసి అందరికీ ఉద్యోగాలు కల్పించాలని విలీనం కాకముందే నిర్ణయం తీసుకోవాలని రాజ్ నాథ్ సింగ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ ఆకుల మహేందర్, ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి పరుశరాం ఉన్నారు. ఢిల్లీ తెలంగాణ భవన్లో మీడియాతో ఈటల రాజేందర్ మాట్లాడారు. వారితో పాటు బిజెపి నేతలు మురళీ యాదవ్, సురేందర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డ్ ఉద్యోగసంఘం నేతలు మహేందర్, పరుశురాం ఉన్నారు.

## చంద్రబాబు పుణ్యంతో మోడీ ప్రధాని అయ్యారు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు వల్లే మోడీ మరోసారి ప్రధానమంత్రి అయ్యారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో చంద్రబాబు అపాయింట్మెంట్ అడిగితే మోదీ ఇవ్వలేదని విమర్శించారు.మోదీ ప్రధాని అయ్యారంటే చంద్రబాబు, నితీశ్ కుమార్ వుణ్యమేనని వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్ను ముందు పెట్టి బీజేపీ గేమ్ ఆడిందని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని అయ్యారంటే చంద్రబాబు, నితీశ్ కుమార్ వుణ్యమేనని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వని మోదీ, ఇప్పుడు అదే చంద్రబాబు వుణ్యంతో ప్రధాని అయ్యారన్నారు. పవన్ కల్యాణ్ను ముందు పెట్టి బీజేపీ గేమ్ ఆడిందని విమర్శించారు. రాహుల్ గాంధీ కుటుంబానిది త్యాగాల చరిత్ర అయితే, బీజేపీది, ప్రధాని మోదీది మోసాల చరిత్ర అని ఆయన విమర్శించారు. మోదీ ఇచ్చిన ఏ హామీనీ నెరవేర్చలేదన్నారు. రాహుల్ గాంధీ ఇటీవల సభలో శివుడి పటాన్ని లోక్ సభలో ప్రదర్శించారని తెలిపారు. కానీ ప్రధాని ఎప్పుడైనా రాముడి ఫొటోను ప్రదర్శించారా? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై ఏం మాట్లాడాలో తెలియక పిల్ల చేష్టలని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ప్రశ్నలతో మోదీ మైండ్ బ్లాక్ అయిందన్నారు.

# బీసీ బిల్లు పెట్టాలి

● బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెంచాలి ● కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి ● రాజ్యసభలో బీసీ నేత ఆర్.కృష్ణయ్య డిమాండ్




తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రధానమంత్రిగా నరేంద్ర మోడి మూడవసారి ఎంపిక అయినందుకు జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యకుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అభినందనలు తెలిపారు. బుధవారా రాజ్యసభలో ఆయన మాట్లాడారు. గత 10 సంవత్సరాల బీజేపీ పాలనలో బి.సి. లకు ఒక చిన్న స్కీమ్ కూడ బి.సి. పెట్టలేదు. ఈధసా బి.సి.ల అగ్రహంలో ఒక వాత పెట్టారు. ఇప్పటికైనా బి.సి.ల ఆగ్రహాన్ని గుర్తించి బి.సి.లకు పార్లమెంటులో బి.సి. బిల్లు పెట్టి చట్ట సభలు 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి. అలాగే జాతీయ స్థాయిలో పూర్తి ఫీజు రియంబర్స మెంట్ పథకం, స్కాలర్ షిప్ పథకం పెట్టాలి. అలాగే కేంద్రలో ఖాళీగయున్న 16 లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి. అలాగే ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి 20 లక్ష రూ. చెల్లిచి అభివృద్ధి పరుదాలని కోరారు. ప్రధానమంత్రి ఒక్క బీసీ కులానికి చెందిన వారై యుండి కూడా బీసీల అభివృద్ధికి ఒక చిన్న డిమాండ్ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొనక పోవడం దేశంలోని 70 కోట్ల మంది బిసిలు జీర్ణించుకోలేక పోయారని విమర్శించారు. 76 సంవత్సరాల తర్వాత దేశంలో 70 కోట్ల మంది బీసీ ప్రజల వాటా బీసీలకు ఇవ్వరా? ఇది ప్రజాస్వామ్య దేశం బీసీలు బిచ్చగాళ్లు కాదు వాటాదారులు వాటా ఇవ్వకపోతే తిరుగుబాటు తప్పదు. ఇదేమి న్యాయం. భరతమాత ముద్దుబిడ్డలం అందరికీ సమన్యాయం పాటించాలని కోరారు. బీసీలకు అన్యాయం చేస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా బిజెపి పార్టీ బి.సి.ల అనుకూల వైఖరి అవలంబించి, బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించాలి. బీసీలకు జాతీయ స్థాయిలో ఫీజు రియంబర్స్ మెంట్ పథకం అమలు చేస్తామని, స్కాలర్షిప్ పథకం అమలు పెడతామని, ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేంద్రం లో పెట్టి ఏటా రెండు లక్షల కోట్ల బడ్జెట్ బీసీల అభివృద్ధికి కేటాయిస్తామని ప్రకటించాలి. కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎన్ని రోజులు సెంటిమెంటుతో బీసీలను మోసం చేసే చర్యలకు పాల్పడరాదని, మెజార్టీ ప్రజలైన బీసీలను అభివృద్ధి చేస్తేనే భారతదేశం అగ్ర దేశంగా రూపుదిద్దుతుందని అన్నారు. బీజేపీ పార్టీలో ఉన్న బీసీ నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆర్. కృష్ణయ్య కోరారు.

## వస్తువులు - సేవలలో ఎగుమతులు

## 800 బిలియన్అమెరికన్ డాలర్ల

# పైమాటే

**ప్రపంచ సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ భారతదేశ వస్తువులు మరియు సేవల ఎగుమతులు ఈ ఆర్థిక సంవత్సరంలో 800 బిలియన్ డాలర్లను దాటగలవని వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.తాజా ప్రభుత్వ గణాంకాల ప్రకారం, వాణిజ్య లోటు ఏడు నెలల గరిష్ట స్థాయి 23.78 బిలియన్ డాలర్లకు పెరిగినప్పటికీ, మే నెలలో భారతదేశ సరుకుల ఎగుమతులు 9.1 శాతం పెరిగి 38.13 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై దృష్టి పెట్టడం వల్ల చమురు దిగుమతులు తగ్గుతాయని అన్నారు. సుగంధ ద్రవ్యాలు, రబ్బరు, పొగాకు, టీ మరియు కాఫీలతో సహా తోటల బోర్డులతో మంత్రిత్వ శాఖ అనేక సమావేశాలను నిర్వహిస్తోంది, ముఖ్యంగా విలువ జోడించిన వస్తువుల ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది, మంత్రి గోయల్ ప్రకటన ప్రపంచ ఆర్థిక అనిశ్చితి ఉన్నప్పటికీ చారిత్రాత్మక పనితీరుకు సిద్ధంగా ఉన్న పారిశ్రామిక మరియు ఎగుమతి రంగాలపై భారత ప్రభుత్వానికి ఉన్న విశ్వాసం మరియు ఆశయాన్ని ప్రతిబింబిస్తుందనటంలో సందేహం లేదు .**



ఉక్రెయిన్-రష్యా మరియు ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఇప్పటికీ యుద్ధం కొనసాగుతున్నందున, ఎర్ర సముద్ర సంక్షోభం కారణంగా ప్రపంచ పరిస్థితి తీవ్రంగా ఉందని ఆయన అన్నారు. యూరప్లోని కొన్ని ప్రధాన ప్రజాస్వామ్య దేశాల్లో కూడా ఎన్నికలు ఉన్నాయని మంత్రి తెలిపారు. "అటువంటి పరిస్థితిలో మన ఎగుమతులు వృద్ధి చెందడం (మేలో 9 శాతం వృద్ధి) సానుకూల సంకేతం మరియు ... ప్రపంచం భారత్తో వాణిజ్యం మరియు పెట్టుబడులు పెట్టాలని కోరుకుంటున్నదని కూడా ఇది ప్రతిబింబిస్తుంది. ఈ సంవత్సరం మనకు లభిస్తుందని మేము విశ్వసిస్తున్నాము. యుఎస్ 800 బిలియన్ల డాలర్లకు పైగా ఎగుమతులు మరియు ఇది ఒక చారిత్రాత్మక రికార్డు అవుతుంది, "అని గోయల్ విలేకరులతో అన్నారు.

ఇది (రత్నాలు మరియు ఆభరణాల రంగం) ఒక థ్రస్ట్ ఏరియాగా ఉంటుందని నేను భావిస్తున్నాను. ఇది మన అంతర్జాతీయ వ్యాపారం పరంగా వృద్ధి చెందడానికి సహాయపడటమే కాకుండా, లక్షలాది మంది యువకులకు మరియు బాలికలకు సంవత్సరాల్లో ఉద్యోగాలను ఇస్తుంది. ఇది భారతదేశం యొక్క ఆర్థిక కార్యకలాపాలకు జోడిస్తుంది మరియు 2047 లో అభివృద్ధి చెందిన దేశమైన విక్షిత్ భారత్ కోసం మేము పని చేస్తున్నప్పుడు, మేము ఈ రంగానికి అద్భుతమైన అవకాశాలను అందిస్తాము. ముందుండి" అని కేంద్ర మంత్రి అన్నారు.

ఎగుమతి లక్ష్యాలను చర్చించడంతో పాటు, గోయల్ తన నియోజకవర్గం ముంబై నార్త్ లో స్థానిక అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. చారిత్రాత్మకంగా ఆధునిక వైద్య మౌలిక సదుపాయాలు లేని ప్రాంతంలో అధునాతన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల యొక్క క్లిష్టమైన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు.

"ముంబయి నార్త్ నియోజకవర్గం చాలా పెద్ద ప్రాంతం, అక్కడ ఆధునిక ఆరోగ్య సంరక్షణ సదుపాయం లేదు. నేను ఎంపీ అయినప్పుడు ఫౌండేషన్ కోసం అభ్యర్థించాను మరియు త్వరలో 1000 పడకల ఆసుపత్రి, ముంబైలో అతిపెద్ద ప్రైవేట్ రంగ ఆసుపత్రి అవుతుంది. అత్యాధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవుతుంది" అని గోయల్ ప్రకటించారు. ఈ కొత్త హెల్త్కేర్ సదుపాయం ముంబై నార్త్ నివాసితులకు గేమ్-ఛేంజర్గా సెట్ చేయబడింది, అత్యాధునిక వైద్య సేవలను అందిస్తోంది మరియు ఆరోగ్య సంరక్షణ సదుపాయంలో చాలా కాలంగా ఉన్న అంతరాన్ని పరిష్కరిస్తుంది.

గోయల్ వాటాదారులతో ఉత్పాదక పరస్పర చర్చను కూడా నిర్వహించారు మరియు శాంతాక్రజ్ ఎలక్ట్రానిక్స్ ఎక్స్పోర్ట్ ప్రాసెసింగ్ జోన్ ( ), ఎక్స్పోర్ట్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా %d% పేటెంట్స్, డిజైన్స్ అండ్ ట్రేడ్మార్క్స్ కంట్రోలర్ జనరల్ పురోగతిని సమీక్షించారు - మెగా %జఖీజ%. గణనీయమైన మౌలిక సదుపాయాల అభివృద్ధితో, భారతదేశ ఎగుమతులను పెంచడానికి %d% ఉపాధి వృద్ధిని వేగవంతం చేయడానికి ప్రయత్నిస్తోందని ఆయన అన్నారు. "ఇజిజిసి ఎగుమతిదారులకు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తోంది, భారతదేశం యొక్క గ్లోబల్ ఎగుమతి పాదముద్రను పెంపొందించడానికి వారికి అధికారం ఇస్తోంది" అని గోయల్ అన్నారు.భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న మేధో సంపత్తి పర్యావరణ వ్యవస్థను మరింత సులభతరం చేయడానికి కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి తెలిపారు.

### భారతదేశపు వజ్రాల పాలిషింగ్ పరిశ్రమలో సమస్య ఏమిటి?


అంతేకాకుండా, దేశీయ వజ్రాల పాలిషింగ్ పరిశ్రమ ప్రయోజనాలను పరిరక్షించడానికి యూరోపియన్ యూనియన్ మరియు జి 7 దేశాలు రష్యన్ మూలానికి చెందిన అన్పాలిష్ చేయని వజ్రాల దిగుమతులపై నిషేధం అంశాన్ని భారతదేశం ప్రాధాన్యతగా తీసుకుంది . "మా మంత్రిత్వ శాఖ మరియు రత్నాలు మరియు ఆభరణాల ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ యూరోపియన్ యూనియన్ మరియు జి 7 దేశాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయి " , గత సమావేశంలో భారతదేశం ఈ విషయాన్ని గట్టిగా తీసుకుంది."ఇప్పటికీ భారతీయ పరిశ్రమ ప్రభావం చూపకుండా చూసేందుకు మేము వారితో టచ్లో ఉన్నాము" అని మంత్రి గోయల్ చెప్పారు.

జి7 దేశాలు - కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యుకె మరియు యుఎస్ , భారత వజ్రాల ఎగుమతులకు ప్రధాన మార్కెట్లు గా ఉన్నాయి.

## అమెరికా ఎన్నికల ప్రభావం



ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ప్రజాస్వామ్య దేశాల్లో జరుగుతున్న మరియు రాబోయే ఎన్నికలు ప్రపంచ వాణిజ్యంపై కూడా ప్రభావం చూపుతాయి. జెజెపిసి మాజీ ఛైర్మన్ కొలిన్ షా మాట్లాడుతూ, కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ సవాళ్ల కారణంగా రత్నాలు మరియు ఆభరణాల పరిశ్రమ ఎగుమతి వృద్ధిని పునరుద్ధరించడానికి ఎక్కువ సమయం పట్టవచ్చని అన్నారు. భారతదేశం యొక్క అతిపెద్ద ఎగుమతి మార్కెట్ అయిన యునైటెడ్ స్టేట్స్లో రాబోయే ఎన్నికల ప్రభావం కూడా దీనికి కారణం.





## తన పేరిట నకిలీ ఖాతా.. జస్‌ప్రీత్ బుమ్రా సతీమణి ఆగ్రహం!

ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత టీమ్‌ఇండియా టీ20 ప్రపంచ కప్పు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ట్రోఫీతో టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కుటుంబం దిగిన ఫొటోలు ఓ నకిలీ ఖాతా ద్వారా నెట్టింట వైరల్గా మారాయి. తన పేరుతో ఫేక్ అకౌంట్ సృష్టించడంపై బుమ్రా సతీమణి సంజనా గణేశన్ తీవ్రంగా స్పందించారు. సమాచారాన్ని దొంగలించారంటూ ఎక్స్ (ట్విటర్) వేదికగా ఫైర్ అయ్యారు.

మా కుటుంబం ఫొటోలు, సమాచారాన్ని దొంగలించి అచ్చం నా ఖాతా లాంటి మరో ఫేక్ అకౌంట్ను సృష్టించారు. వెంటనే దీన్ని తొలగించండి. లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది అని హెచ్చరించారు. ఆమె పోస్టు ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారింది.

సూర్య క్యాచ్ సరైందే.. ముందు మీ బుర్రను సరిచేసుకోండి: చోప్రా

కాగా.. టీ20 ప్రపంచ కప్లో బుమ్రా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఈ విజయంపై హర్షం వ్యక్తం చేసిన సంజనా భర్తపై ఎమోషనల్ పోస్టు చేశారు. భారత్ జట్టు పడిన శ్రమను చెప్పడానికి నాకు మాటలు రావడం లేదు. ఈ విజయంతో భారత్ ప్రపంచ ఛాంపియన్గా నిలిచింది. ఇక నా భర్త బుమ్రా పడిన శ్రమ స్ఫూర్తిదాయకం. మీరు నా వాడని చెప్పడానికి ఎంతో గర్వంగా ఉంది అని పేర్కొన్నారు.

సముద్ర జీవులపై రోహిత్ సతీమణి పోస్టు..

హరికేన్ ప్రభావంతో బార్బడోస్లో చిక్కుకుపోయిన టీమ్‌ఇండియా.. బీసీసీఐ ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరింది.

ఈ నేపథ్యంలోనే అక్కడి పరిస్థితిపై కెప్టెన్ రోహిత్ శర్మ సతీమణి రితికా సజ్దే స్పందించారు. హరికేన్ సముద్ర జీవులపై తీవ్ర ప్రభావం చూపడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

కొన్ని సముద్ర జీవుల ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇవి బార్బడోస్లోని పరిస్థితికి అద్దం పడుతున్నాయి.

# నేడు భారత్‌కు రానున్న రోహిత్ సేన!




టీ20 ప్రపంచకప్ 2024లో విజేతగా నిలిచిన టీమిండియా గురువారం ఉదయం భారత్ చేరుకునే అవకాశం ఉంది. వాస్తవానికి ప్రపంచకప్ ముగిసిన వెంటనే గత సోమవారమే టీమిండియా స్వదేశానికి రావాల్సి ఉంది. కానీ భారీ తుఫాను కారణంగా రాకపోకలు స్థంభించడంతో అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది.టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ జరిగిన బార్బడోస్తో పాటు సెయింట్ లూసియా, గ్రెనడా, సెయింట్ విన్సెంట్, గ్రెనడైన దీవులపై బెరిల్ హరికేన్ పంజా విసిరింది. దాంతో ఆ ప్రాంతాల్లోని ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అక్కడి అధికారులు ఆదేశించారు. బెరిల్ హరికేన్ కారణంగా గత నాలుగు రోజులుగా ఆ ప్రాంతంలోని విమాన రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. బార్బడోస్ విమానాశ్రయాన్ని మూడు రోజుల పాటు తాత్కలికంగా మూసివేశారు. మంగళవారమే రీఓపెన్ చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల భారత ఆటగాళ్లు తాము బస చేస్తున్న హోటల్కే పరిమితమయ్యారు. గత మూడు రోజులుగా బార్బోడస్లో కర్ఫ్యూ కొనసాగింది. ఈ తుఫాను కారణంగా భారత ఆటగాళ్లు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కూడా వార్తలు వచ్చాయి.హోటల్లోని సిబ్బంది కొరత కారణంగా భారత ఆటగాళ్లు క్యూలైన్లో నిల్చొని పేపర్ ప్లేట్లలో భోజనం చేసినట్లు ప్రపంచకప్ కోసం వెళ్లిన భారత మీడియా ప్రతినిధులు తెలిపారు. మంగళవారం నుంచి తుఫాను ప్రభావం తగ్గడంతో భారత ఆటగాళ్లను రప్పించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.భారత ఆటగాళ్ల కోసం ప్రత్యేక విమానం పంపించింది. ఈ విమానం బుధవారం సాయంత్రానికల్లా ప్రపంచకప్ ఫైనల్ జరిగిన బార్బోడస్ విమానాశ్రయనికి చేరుకోనుంది. ఫైనల్లో సౌతాఫ్రికాను ఓడించి 11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐసీసీ టైటిల్ గెలిచిన టీమిండియా.. గురువారం ఉదయం 1.30 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకోనున్నట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. భారత జట్టుకు ఘన స్వాగతం పలికేందుకు అభిమానులు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం ఉండటంతో ఢిల్లీ పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రపంచకప్ గెలిచిన భారత జట్టును ప్రధాని నరేంద్ర మోదీ సత్కరించనున్నారు.

# సీఎస్‌కే సారథికి జాక్‌పాట్.. టీమిండియాలో బిగ్ ట్విస్ట్!




చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్కు భారత జట్టు తరఫున ఆడే అవకాశాలు ఎక్కువగా రాలేదు. కొన్ని సిరీస్లకు ఎంపికైనా తుది జట్టులో అవకాశం దక్కలేదు. అవకాశం ఇచ్చినా తర్వాతి సిరీస్లో రుతురాజ్ గైక్వాడ్ను జట్టులో కొనసాగించలేదు. గత మూడేళ్లుగా ఐపీఎల్లో నిలకడగా రాణిస్తున్నా... రుతురాజ్ గైక్వాడ్ను భారత సెలెక్టర్లు పెద్దగా పట్టించుకోలేదు. టాపార్డర్ బ్యాటర్ కావడంతో అతనికి అవకాశాలు దక్కలేదు. టీ20 ప్రపంచకప్ విజయానంతరం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. దాంతో వారి స్థానాలను భర్తీ చేసే అవకాశం రుతురాజ్ గైక్వాడ్ దక్కుతుందా? అనే చర్చ తెరపైకి వచ్చింది.

ప్రక్కృతి ఆదేశించింది..

ఈ క్రమంలోనే జింబాబ్వే పర్యటనకు ఎంపిక చేసిన జట్టులో రుతురాజ్ గైక్వాడ్కు చోటు దక్కింది. కానీ తుది జట్టులో ఆడుతాడా? అంటే ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే అతనితో పాటు యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్, అభిషేక్ శర్మలు ఈ జట్టుకు ఎంపికయ్యారు. దాంతో రుతురాజ్ గైక్వాడ్ బెంచ్కే పరిమితమవుతాడని అంతా అనుకున్నారు. కానీ ప్రకృతి రుతురాజ్ గైక్వాడ్ను ఆడించే పరిస్థితి తీసుకొచ్చింది.

టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు అక్కడి వాతావరణ పరిస్థితుల కారణంగా ఇంకా స్వదేశానికి రాలేదు. దాంతో ఈ జట్టులో భాగంగా ఉన్న శివమ్ దూబే, యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్లు.. జింబాబ్వే పర్యటనలోని తొలి రెండు టీ20లకు దూరమయ్యారు. వారి స్థానాల్లో సాయి సుదర్శన్, జితేశ్ శర్మ, హర్షిత్ రాణాను బీసీసీఐ ఎంపిక చేసింది.

తుది జట్టులో చోటు ఖాయం..

ఈ అనూహ్య మార్పుతో రుతురాజ్ గైక్వాడ్కు మార్గం సుగమమైంది. జైస్వాల్ గైర్హాజరీ నేపథ్యంలో శుభ్మన్ గిల్, అభిషేక్ శర్మలతో పాటు రుతురాజ్ గైక్వాడ్ టాపార్డర్ బ్యాటర్లుగా తుది జట్టులో ఆడనున్నారు. నాలుగో స్థానంలో రియాన్ పరాగ్, ఐదు, ఆరో స్థానాల్లో రింకూ సింగ్, ధ్రువ్ జురెల్ బరిలోకి దిగనున్నారు. స్పిన్ ఆల్రౌండర్గా వాషింగ్టన్ సుందర్, మణికట్టు స్పిన్నర్గా రవిబిష్ణోయ్ ఆడనున్నారు. పేసర్లుగా ముఖేష్ కుమార్, ఖలీల్ అహ్మద్, ఆవేశ్ ఖాన్లు బరిలోకి దిగనున్నారు.

చెలరేగితే తిరుగుండదు..

యశస్వి జైస్వాల్ జట్టులోకి వచ్చే వరకు రుతురాజ్ గైక్వాడ్కు పోటీనే లేదు. అతను ఈ రెండు మ్యాచ్లో సత్తా చాటితే సిరీస్ మొత్తం కొనసాగనున్నాడు. ఈ సిరీస్లో అసాధారణ ప్రదర్శన కనబర్చితే జట్టుతో తన స్థానాన్ని శాశ్వతం చేసుకోనున్నాడు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా జట్టుకు దూరమైన నేపథ్యంలో బీసీసీఐ టీ20లకు ప్రత్యేకమైన టీమ్ను రెడీ చేయాలనుకుంటుంది.

# నంబర్ వన్‌గా హార్దిక్ పాండ్య.. 12 స్థానాలు ఎగబాకిన బుమ్రా

టీమ్‌ఇండియా 2024 టీ20 ప్రపంచ కప్ సాధించడంలో కీలకపాత్ర పోషించిన హార్దిక్ పాండ్య ( ) ఐసీసీ ర్యాంకింగ్స్ ఆల్రౌండర్ల జాబితాలో నంబర్ వన్గా నిలిచాడు. ప్రపంచ కప్లో బంతితో, బ్యాట్తో అదరగొట్టిన పాండ్య రెండు స్థానాలు మెరుగుపర్చుకుని శ్రీలంక ఆటగాడు వానిందు హసరంగ (222 పాయింట్లు)తో కలిసి హార్దిక్ అగ్రస్థానాన్ని పంచుకుంటున్నాడు. ఈ క్రమంలోనే టీ20ల్లో ఆల్రౌండర్ల కేటగిరీలో నంబర్ వన్గా నిలిచిన తొలి భారత క్రికెటర్గా హార్దిక్ రికార్డు సృష్టించాడు. ఇక తాజా ఆల్రౌండర్ల ర్యాంకింగ్స్లో మార్కస్ స్టొయినిస్ (ఆస్ట్రేలియా), సికిందర్ రజా (జింబాబ్వే), షకిబ్ అల్ హసన్ (బంగ్లాదేశ్) ఒక్కో స్థానం మెరుగై వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. అఫ్గానిస్థాన్ ఆల్రౌండర్ మహ్మద్ నబీ నాలుగు స్థానాలు దిగజారి ఆరో స్థానానికి పడిపోయాడు. హార్దిక్ పాండ్య ఈ పొట్టి కప్లో ఆరు ఇన్నింగ్స్లో 151.57 స్ట్రైక్ రేట్తో 144 పరుగులు చేశాడు. ఇందులో ఒక అర్ధ సెంచరీ కూడా ఉంది. 8 మ్యాచ్లో 7.64 ఎకానమీ రేటుతో 11 వికెట్లు పడగొట్టాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో (3/20) అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. కీలక సమయంలో హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్ను ఔట్ చేసి భారత్ రెండోసారి టీ20 ప్రపంచకప్ సాధించడంలో ప్రధాన పాత్ర పోషించాడు. ఫైనల్లో భారత్ గెలిచిన తర్వాత పాండ్య భావోద్వేగానికి గురయ్యాడు.

బుమ్రా 12.. అర్ష్‌దీప్ 13

బౌలింగ్ ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. దక్షిణాఫ్రికా పేసర్ అన్రిచ్ నోకియా ఏడు స్థానాలు ఎగబాకి రెండో స్థానం దక్కించుకున్నాడు. భారత స్పిన్నర్లు అక్షర్ పటేల్ ఒక స్థానం మెరుగుపర్చుకుని ఏడో స్థానంలో, కుల్దీప్ యాదవ్ మూడు స్థానాలు మెరుగై ఎనిమిదో స్థానంలో నిలిచారు.

టీ20 ప్రపంచ కప్లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్గా నిలిచిన జస్ప్రీత్ బుమ్రా ఏకంగా 12 స్థానాలు ఎగబాకి 12వ స్థానంలో నిలిచాడు. 2020 చివర నుంచి బుమ్రాకిదే బెస్ట్ ర్యాంకు. పొట్టి కప్లో 17 వికెట్లు పడగొట్టిన అర్ష్‌దీప్ సింగ్ నాలుగు స్థానాలు మెరుగై 13వ స్థానం దక్కించుకున్నాడు. అర్ష్‌దీప్‌కు టీ20 కెరీర్లో ఇదే అత్యుత్తమ ర్యాంకు.




### బెరిల్ హరికేన్ భయంకర దృశ్యాల్ని..

## భార్య అనుష్కకు వీడియో కాల్‌లో చూపించిన కోహ్లి!

టీ20 ప్రపంచ కప్ 2024 ఫైనల్లో దక్షిణాఫ్రికాపై గెలిచి టీమిండియా 13 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీని ముద్దాడింది. అయితే, మ్యాచ్ ముగిసి నాలుగైదు రోజులు అవుతున్నా ఇప్పటికీ భారత జట్టు బార్బడోస్లో చిక్కుకుపోయింది. దీనికి కారణం బెరిల్ హరికేన్. దీంతో ఆదివారం నుంచి భారత జట్టు మొత్తం బార్బడోస్ హోటల్లోనే ఉండిపోయింది. ఈ క్రమంలో విరాట్ కోహ్లికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో విరాట్ తన భార్య అనుష్క శర్మకు వీడియో కాల్లో తుపాను తాలూకు భయంకరమైన దృశ్యాలను చూపించడం కనిపిస్తోంది. వీడియోలోని దృశ్యాల ఆధారంగా.. సముద్రానికి ఎదురుగా ఉన్న రిసార్ట్లో బస చేసిన విరాట్ కోహ్లి దాని బాల్కనీలో నిలబడి, వీడియో కాల్లో తన భార్య అనుష్క శర్మకు బలమైన అలలు, గాలులను చూపించడం వీడియోలో ఉంది. ఒకవైపు నుంచి తుపాన్ దృశ్యాన్ని చూపించిన తర్వాత బాల్కనీకి మరో వైపు వెళ్లడం కూడా వీడియోలో కనిపిస్తోంది. బెరిల్ తుపాను ప్రమాదకర దృశ్యాన్ని మనం ఈ వీడియోలో చూడవచ్చు. ఇక వీడియో తీసిన సమయంలో విరాట్ వైట్ ట్రాక్ ప్యాంట్, బ్రౌన్ టీ-షర్టు, తలపై టోపీ ధరించడం కనిపించింది. ఇక జూన్ 29న జరిగిన టీ20 ప్రపంచ కప్ 2024 ఫైనల్ మ్యాచ్లో విజయం సాధించి టీమిండియా ట్రోఫీని సొంతం చేసుకుంది. ఆదివారం రిజర్వ్ డే కావడంతో భారత జట్టు తర్వాతి రోజు రాత్రి తిరిగి స్వదేశానికి పయనం కావాల్సి ఉంది. అయితే ఈలోగా తుపాను కారణంగా మొత్తం ప్లాన్ రివర్స్ అయింది. దాంతో జట్టు అక్కడే ఇరుక్కుపోయింది. మొత్తం టీమ్తో పాటు సహాయక సిబ్బంది, బీసీసీఐ అధికారులు కూడా ఒకే హోటల్లో బస చేస్తున్నారు. కాగా, తాజా సమాచారం ప్రకారం టీమిండియా రేపు (గురువారం) స్వదేశానికి వచ్చే అవకాశం ఉంది.

## పరాగ్ స్పెషల్.. అభిషేక్ ఆనందం..

### జింబాబ్వే టూర్ వేళ యువ భారత్ ముచ్చట్లు



టీ20 ప్రపంచ కప్ (20 2024) ముగిసిన తర్వాత భారత జట్టు మరో ద్వైపాక్షిక సిరీస్కు సిద్ధమైంది. జింబాబ్వేతో శనివారం నుంచి ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. ఇప్పటికే టీమ్‌ఇండియా ( ్రా) ఆటగాళ్లు కొందరు జింబాబ్వేకి బయల్దేరి వెళ్లారు. ఈ పర్యటన కోసం ప్రకటించిన జట్టులో అంతర్జాతీయ క్రికెట్ ఆడని క్రికెటర్లు నలుగురు ఉన్నారు. వారే అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, హర్షిత్ రాణా, సాయి సుదర్శన్, తుషార్ దేశ్పాండే. వీరిలో రియాన్, అభిషేక్, తుషార్ జింబాబ్వేకి పయనం కాగా.. మిగతా ఇద్దరూ కాస్త ఆలస్యంగా జట్టుతోపాటు చేరతారు. ఈ సందర్భంగా తమకు టీమ్ నుంచి పిలుపు రావడంపై స్పందించారు. ఆ వీడియోను బీసీసీఐ () తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది.

అప్పటికే నా పేరంట్స్ ఇంటర్వ్యూలతో బిజీ: అభిషేక్

జట్టుకు ఎంపికైన తర్వాత శుభ్మన్ గిల్ నుంచి నాకు ఫోన్ వచ్చింది. చాలా ఆనందమేసింది. ఫస్ట్ టైమ్ టీమ్కు సెలెక్ట్ కావడంతో ఇంటర్వ్యూలు ఇచ్చా. కానీ, నేను ఇంటికి వెళ్లేటప్పటికే నా పేరంట్స్ ఇంటర్వ్యూలు ఇస్తూ బిజీగా ఉన్నారు. అది చూసి చాలా గర్వపడ్డా. క్రికెట్ ఆడటం ప్రారంభించిన తొలి రోజు నుంచే.. టీమ్‌ఇండియాకు ఆడటం కలగాపెట్టుకొన్నా. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తీవ్రంగా శ్రమించా. జింబాబ్వే పర్యటనకు వెళ్తానని అనుకోలేదు అని అభిషేక్ తెలిపాడు.

జట్టే కొత్త.. అంతా పాతవాళ్లే: రియాన్

నేను భారత జట్టుకు ఎంపిక కావడం ఇదే తొలిసారి. కానీ, టీమ్లోని అందరితోనూ ఆడిన అనుభవం ఉంది. చిన్నప్పటి నుంచి ఇలాంటి ప్రయాణం చేయాలని కలలు కన్నా. చాలా ఏళ్లు క్రికెట్ ఆడినప్పటికీ ఇప్పటికి పిలుపు వచ్చింది. భారత జట్టు జెర్సీని ధరించడం భలేగా ఉంది. ఈ ఉత్సాహంలో పాస్పోర్టు, నా ఫోన్లు మరిచిపోయా. వాటిని పోగొట్టుకోలేదు కానీ ఎక్కడ పెట్టానో గుర్తుకు రాలేదు. ఇప్పుడు దొరికాయి. అస్సాం నుంచి వచ్చిన ఓ కుర్రాడికి ఇలాంటి ఛాన్స్ రావడం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఇక జింబాబ్వేతో నాకు ప్రత్యేకంగా అనుబంధం ఉంది. నా తొలి మ్యాచ్ను అక్కడ ఆడబోతున్నా. అయితే, ఆ కనెక్షన్ ఏంటనేది సీక్రెట్ అని రియాన్ వ్యాఖ్యానించాడు. అండర్-19 వరల్డ్ కప్ 2018 టోర్నీలో జింబాబ్వేపై రియాన్ తన తొలి మ్యాచ్ ఆడాడు. బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. బౌలింగ్లో మాత్రం ఒక్క వికెట్ పడగొట్టాడు.

### కోహ్లితోపాటు నాకూ

## టికెట్ బుక్ చేయండి

### ధోనీ సమాధానంపై పాక్ మాజీ షాక్




ఫామ్ కోల్పోయినప్పుడు ఆటగాడికి కెప్టెన్ నుంచి మద్దతు లభిస్తే.. తిరిగి పుంజుకోవడానికి ఆస్కారం ఉంటుంది. ఆ విషయంలో ధోనీ, రోహిత్ సక్సెస్ కావడం గమనార్హం. సహచరులకు మద్దతుగా నిలవడంలో భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ( ్రా) ముందుంటాడు. ఈ మాట అంటోంది టీమ్‌ఇండియాకు చెందిన ప్లేయర్లు కాదు. పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఉమర్ అక్మల్ ప్రత్యక్ష సాక్షిగా నిలిచిన సంఘటన అది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి విషయంలోనే ఇది జరగడం గమనార్హం. ఇప్పుడంటే దాయాదుల మధ్య ద్వైపాక్షిక సిరీస్లు లేవు. కానీ, 2012-13 సీజన్లో భారత్ పర్యటనకు పాకిస్థాన్ ( ్రా ) వచ్చింది. అప్పుడు తనకు ఎదురైన అనుభవాలను ఉమర్ అక్మల్ ఓ టీవీ కార్యక్రమంలో వెల్లడించాడు. అప్పుడు పెద్దగా ఫామ్లో లేని విరాట్ను సిరీస్ నుంచి తప్పించాలని మేనేజర్ చేసిన సూచనకు ధోనీ షాకింగ్ రిప్లయ్ ఇచ్చినట్లు అక్మల్ తెలిపాడు.

మేం 2012-13 సీజన్లో భారత పర్యటనకు వెళ్లాం. ఓ రోజు ధోనీ, సురేశ్ రైనా, యువరాజ్, షోయబ్ మాలిక్తో కలిసి డిన్నర్ చేస్తున్నాం. అదే సమయంలో ధోనీ వద్దకు టీమ్‌ఇండియా ( ) మేనేజర్ వచ్చారు. విరాట్ కోహ్లి పెద్దగా ఫామ్లో లేడు. అతడిని వన్డే సిరీస్ నుంచి పక్కనపెడదామని ధోనీకి ఆ మేనేజర్ సూచించాడు. వెంటనే ధోనీ స్పందిస్తూ.. నేను ఇంటికి వెళ్లి ఆరు నెలలు అయింది. విరాట్తో కలిసి నాకూ టికెట్ను ఎందుకు బుక్ చేయకూడదు? అని ప్రశ్నించాడు. ఆ సమాధానంతో మేనేజర్ మారుమాట్లాడలేదు. చివరికి కెప్టెన్ అనుకున్నట్లుగానే విరాట్ను ఆడించేందుకు అనుమతి ఇచ్చాడు. ఆ తర్వాత కాసేపటికి నేను కూడా ఇదే డౌట్ను ధోనీ ముందు ఉంచా. దానికి రిప్లయ్ ఇస్తూ విరాట్ ( ) మా అత్యుత్తమ బ్యాటర్. కేవలం మూడు లేదా నాలుగు మ్యాచుల్లో విఫలమైనంత మాత్రాన మేం ఎలా అతడిని పక్కన పెడతాం? అని చెప్పాడు. ధోనీ ఇచ్చిన సమాధానం నన్ను ఆశ్చర్యానికి గురి చేసింది. ఒక ఆటగాడికి ఇలాంటి మద్దతు లభిస్తే అంతకుమించిన బహుమానం మరొకటి ఉండదని అనుకున్నా అని అక్మల్ వ్యాఖ్యానించాడు. దీంతో ధోనీని విమర్శించే కోహ్లి అభిమానులు ఇకనైనా నిజం తెలుసుకోవాలని క్రికెట్ ఫ్యాన్స్ నెట్టింట కామెంట్లు పెడుతున్నారు.

టీ20 ప్రపంచకప్ 2024 ఎడిషన్లోనూ విరాట్ కోహ్లి ఫైనల్ మినహా మిగతా మ్యాచుల్లో రాణించని విషయం తెలిసిందే. ఇదే మాటను ఫైనల్కు ముందు కెప్టెన్ రోహిత్ శర్మ ( )ను అడిగితే.. ఫైనల్ కోసం కోహ్లి తన శక్తినంతా దాచి పెట్టాడేమోనని వ్యాఖ్యానించాడు. సరిగ్గా తుది పోరులో దక్షిణాఫ్రికాపై అద్భుతమైన ఇన్నింగ్స్తో (76 పరుగులు) భారత్ విజయంలో విరాట్ కీలక పాత్ర పోషించాడు. దీంతో ధోనీ తర్వాత టీ20 ప్రపంచ కప్పు (20 2024) నెగ్గిన రెండో సారథిగా రోహిత్ శర్మ నిలిచాడు. ఫామ్ కోల్పోయి ఇబ్బందిపడిన విరాట్కు అప్పుడు ధోనీ.. ఇప్పుడు రోహిత్ మద్దతుగా నిలిచారని ఫ్యాన్స్ గుర్తు చేసుకుంటున్నారు.

# సరైన సమయంలో సహాయం చేసేవాడు దేవుడు



నా పుట్టినరోజు సందర్భంగా రామ్ చరణ్ అన్న ఇంటికి పిలిచినపుడు వారికి నా మీదున్న ప్రేమకి చాలా సంతోషపడ్డా. అక్కడికి వెళ్ళాక మెగాస్టార్ చిరజీవి గారి ఆశీర్వాదంతో పాటు చరణ్ అన్న ఉపాసన కొణిదెల వదిన నాకు ఇచ్చిన మాటకి నా సంతోషం 1000 రెట్లు పెరిగింది. నేను ఇదివరకు అడిగిన సహాయాన్ని గుర్తుంచుకుని మా డ్యాన్సర్స్ యునియన్ టి. ఎఫ్. టి. టి. డి. ఎ లో 500 కుటుంబాలకి హెల్త్ ఇన్స్యూరెన్స్ అందేలా వారు అండగా నిలబడతామన్నారు. అడిగిన సహాయాన్ని గుర్తుంచుకుని, ఇచ్చిన మాటకి విలువనిస్తూ, అన్ని కుటుంబాలని చేరదీయడం మామూలు విషయం కాదు. మా అందరి మనసులో కృతజ్ఞత భావం ఎల్లకాలం ఉంటుంది.

# ఆగస్టు 2న "ఆపరేషన్ రావణ్"

రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరత్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న కొత్త సినిమా "ఆపరేషన్ రావణ్". ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్ గా దర్శకుడు వెంకట సత్య తెలుగు మరియు తమిళ బాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్ గా నటిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "ఆపరేషన్ రావణ్" సినిమా రిలీజ్ డేట్ ను ఈరోజు



మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు వారు వెల్లడించారు. "ఆపరేషన్ రావణ్" రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ పై ఓ సైకో స్టోరీ అనే క్యాప్షన్ పెట్టారు. యాక్షన్ సీక్వెన్సులోని హీరో రక్షిత్ అట్లూరి స్టిల్ తో డిజైన్ చేసిన ఈ పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. "ఆపరేషన్ రావణ్" సినిమాలో రాధికా శరత్ కుమార్, చరణ్ రాజ్, తమిళ నటుడు విద్యా సాగర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా విజయంపై మూవీ టీమ్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు.

# "చిట్టి పొట్టి" గ్లిమ్స్ కు అనూహ్య స్పందన

భాస్కర గ్రూప్ ఆఫ్ మీడియా బ్యానర్ పై భాస్కర్ యాదవ్ దాసరి దర్శకత్వం వహిస్తూ నిర్మించిన చిత్రం చిట్టి పొట్టి. రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అన్న చెల్లెలి అనుబంధంతో నడిచే ఈ సినిమాలో భావోద్వేగాలు, తెలుగుదనం అనురాగాలు, ఆప్యాయతలు ఉంటాయి. మూడు తరాలలో చెల్లెలుగా, మేనత్తలుగా, బామ్మ గా ... ఒక అడబిడ్డకి పుట్టింటి పైన ఉన్న ప్రేమ, మమకారం ను తెలిపే చిత్రం. ప్రతి ఇంట్లో ఉండే ఆడపిల్ల విలువ తెలియజేసే సినిమా ఇది. చిట్టి పొట్టి టైటిల్ , మరియు మోషన్ పోస్టర్ కు చక్కటి ఆదరణ లభించింది, అలాగే ఇటీవల విడుదల చేసిన ఈ చిత్ర గ్లిమ్స్ కు విశేష ఆదరణ లభిస్తోంది. సోషల్ మీడియాలో గ్లిమ్స్ లోని డైలాగ్స్ వైరల్ అవ్వడం విశేషం. ఫ్యామిలీ ఎమోషన్స్ తో కూడిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందని దర్శక నిర్మాత భాస్కర్ యాదవ్ దాసరి తెలిపారు.



# విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబో ప్రారంభం



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి వారి కాంబినేషన్లో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం. 58 కోసం హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్లను పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రెండు హిలేరియస్ హిట్‌ల- ఎఫ్2, ఎఫ్3 తర్వాత వారు ఒక ఇంట్రస్టింగ్ ప్రాజెక్ట్ కోసం మరోసారి చేతులు కలిపారు. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఈ చిత్రం ఈ రోజు హైదరాబాద్‌లో అత్యంత గ్రాండ్‌గా ప్రారంభమైంది. ముహూర్తం షాట్‌కు సురేష్ ప్రొడక్షన్స్ నిర్మాత సురేష్ బాబు కెమెరా స్విచాన్ చేయగా, గీతా ఆర్ట్స్ నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టారు. దర్శకుడు వంశీ పైడిపల్లి స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందజేశారు. లెజెండరీ డైరెక్టర్ రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ న్యూ మూవీ హీరో, అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, అతని ఎక్స్ లెంట్ వైఫ్.. ఈ మూడు పాత్రల చుట్టూ తిరిగే ఎక్స్ ట్రార్డినరీ ట్రైయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ ముగ్గురూ ఇప్పటికే రెండు బ్లాక్‌బస్టర్‌లను అందించిన నేపథ్యంలో, వారి కాంబినేషన్‌లో మరో చిత్రం కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఫిబ్రవరి 14న 'లైలా' మెస్మరైజింగ్ ఐ లుక్

ఇది నిజంగా సర్ ప్రైజింగ్, ఇడేరింగ్ స్టెప్. ఈ జనరేషన్ హీరోలెవరూ లేడీ క్యారెక్టర్ చేయడానికి సాహసం చేయరు. అయితే, డిఫరెంట్ జానర్‌ల చిత్రాలను చేస్తున్న మాస్ కా దాస్ విశ్వక్సేన్, షైన్ స్క్రీన్స్ సాహు గారపాటి నిర్మిస్తున్న తన లేటెస్ట్ మూవీ 'లైలా'లో మ్యాన్ అండ్ విమన్‌గా కనిపించనున్నారు. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకుడు. విశ్వక్సేన్‌ను లైలాగా మునుపెన్నడూ లేని క్యారెక్టర్ లో ప్రజెంట్ చేయడానికి పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. బ్రేవ్ అండ్ టఫ్ క్యారెక్టర్‌ని అంగీకరించడం మెంటల్‌గా ఫిజికల్‌గా ఛాలెంజ్‌తో కూడుకున్నది. మేకర్స్ లైలా ఐ లుక్‌ని రిలీజ్ చేశారు. విశ్వక్ సేన్ లైలాగా ఛార్మింగ్ లుక్ తో అదరగొట్టారు. విశ్వక్సేన్‌కి ఇది బ్యూటీఫుల్ మేక్ఓవర్. అతను పర్ఫెక్ట్‌గా విమన్‌లా కనిపించిన లుక్ అద్భుతంగా ఉంది. ఫిమేల్ గెటప్‌లో విశ్వక్‌లా మరే యాక్టర్ కనిపించి ఉండరనడంలో సందేహం లేదు. ఆ పాత్రకు ఆయన ఎంత అద్భుతంగా సూట్ అయ్యాడో ఆ కళ్లను చూస్తేనే అర్థమవుతుంది. లైలాగా విశ్వక్సేన్ కంప్లీట్ ఫేస్‌ని చూసేందుకు ఎక్సయిమెంట్ మరింతగా పెంచింది. ఈ సినిమా పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు కె. రాఘవేంద్రరావు క్లాప్ ఇవ్వగా, దర్శకుడు హరీష్ శంకర్ కెమెరా స్విచాన్ చేశారు.



# భయపెట్టబోతున్న అప్సరా రాణి.. 'రాచరికం'

అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రల్లో అగతంలో ఎన్నడూ చూడని కథతో 'రాచరికం' అనే మూవీ రాబోతోంది. ఈశ్వర్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాను చిల్ బ్రోస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి సురేష్ లంకలపల్లి కథ, కథనాన్ని అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమాకు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయి. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా పర్ఫెక్ట్ అవుట్ పుట్ తీసుకొస్తున్నారు మేకర్స్. రీసెంట్ గా రాచరికం మూవీ నుంచి హీరోయిన్ అప్సరా రాణి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేయగా



ప్రేక్షకుల నుంచి భారీ రెస్పాన్స్ వచ్చింది. కాళీ మాత ఉగ్ర రూపం దాల్చితే, రక్తంతో ఒళ్లంతా తడిసి ముద్దైతే ఎలా ఉంటుందో.. ఈ పోస్టర్‌లో అప్సరా రాణి అలా కనిపించారు. ఈ పోస్టర్ చూస్తుంటే అప్సరా రాణికి అద్భుతమైన పాత్ర లభించినట్టుగా కనిపిస్తోంది. థ్రిల్లింగ్ కాన్సెప్ట్, డిఫరెంట్ కంటెంట్, సగటు ప్రేక్షకుడిని కట్టిపడేసే సన్నివేశాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు సారథి స్టూడియోస్ లో శరవేగంగా జరుగుతున్నాయి. చివరిదశ పనుల్లో ఉన్న ఈ సినిమాపై జనాల్లో అంచనాలు క్రియేట్ అయ్యాయి.

# పేక మేడలు నుంచి సెకండ్ సింగిల్



'నా పేరు శివ', 'అంధగారం' తదితర హిట్ చిత్రాల్లో నటించిన వినోద్ కిషన్ ను 'పేక మేడలు'తో హీరోగా పరిచయం చేస్తూ అనూష కృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్న సినిమా పేక మేడలు. ఎవరికి చెప్పొద్దు సినిమాతో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించి విజయాన్ని అందుకొని ఇప్పుడు పేక మేడలు సినిమాతో ప్రేక్షకులు ముందుకు వస్తున్నారు. గతంలో ఈ సినిమాకు సంబంధించిన టీజర్ ఫస్ట్ సాంగ్‌కు అనూహ్య స్పందన లభించింది. రీసెంట్ గా హీరో వినోద్ కిషన్ చేసిన వినూత్న ప్రమోషనల్ వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సినిమాలోని రెండవ సింగిల్ ఆడపిల్ల సాంగ్ విడుదలైంది. 'ఆనందం అత్తకు స్వాహా మనశాంతి మామకు స్వాహా ఆడదాని జన్మంతా స్వాహా' అంటూ సాగే ఈ సాంగ్ సింగర్ సాకే రాజశేఖర్ గారు పాడగా లిరిక్స్ రాసింది భార్గవ కార్తీక్. స్మరణ్ సాయి అందించిన మ్యూజిక్ చాలా ఎట్రాక్టివ్‌గా కొత్తగా ఉంది. ఈ పాట అద్యంతం కొత్తగా, వైవిద్యంగా చిత్రీకరించినట్టుగా తెలుస్తోంది. ఒక మంచి కాన్సెప్ట్, కంటెంట్ ఉన్న స్టోరీగా ఈ సినిమా ఖచ్చితంగా మంచి విజయం సాధిస్తుంది. ఈ సినిమా జూలై 19న విడుదల చేస్తున్నట్టు తెలిపారు మూవీ టీం.

# "పంబ లకడి జంబ" కామెడీ సిరీస్

"మన సినిమా టాకీస్" అనే యూట్యూబ్ చానల్ ను ప్రారంభించడం జరిగింది. ప్రముఖ రచయిత, దర్శకుడు కళా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సినిమాల కోసమే ప్రత్యేకంగా ఈ ఛానల్ ప్రారంభించారు. మొదటి సినిమా "పంబ లకడి జంబ" అనే కామెడీ సిరీస్‌ను రిలీజ్ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కళా శ్రీనివాస్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా "కళా" సంస్థ ద్వారా అనేక పాటలు రిలీజ్ చెయ్యడం జరిగింది. ఎన్నో కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగింది. వందలాదిమంది కళాకారులకు అవకాశం కల్పించామని, ఇప్పుడు ఈ "మన సినిమా టాకీస్" ద్వారా టాలెంట్ ఉన్న నటీనటులకు అవకాశం కల్పిస్తామని, సామాజిక అంశాలతో కూడిన చిత్రాలు నిర్మిస్తామని తెలపడం జరిగింది. ఈ ఛానల్‌ను అందరం ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర నటులు బురుగుపల్లి శ్రీనివాస్, తెలంగాణ సాయిలు, నర్సింలు, గణేష్, వేణు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మాల్తీతో పీసీ

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా హాలీవుడ్ లో ఎంత బిజీగా ఉన్నా? సోషల్ మీడియా ద్వారా అభిమానులకు మాత్రం కొంత స్పేస్ తప్పనిసరి అంటూ ఎప్పుడూ టచ్ లో ఉంటుంది. నిక్ జోనాస్ ని వివాహం చేసుకున్న నాటి నుంచి సింగిల్ గా కనిపించడం తగ్గింది. వీలైనంత వరకూ జంటగానే కనిపిస్తుంది. భర్తతో కలిసిన ఎలాంటి మూవ్ మెంట్స్ అయినా అభిమానులతో పంచుకుంటుంది. ఇప్పుడు కొత్తగా పీసీ జీవితంలోకి కుమార్తె మాల్తీ కూడా వచ్చిన సంగతి తెలిసిందే. సరోగసీ ద్వారా అమ్మడు మాతృమూర్తి లో తియ్యదనాన్ని ఆస్వాదిస్తుంది. మాల్తీని కూడా వీలైనంత వరకూ సోషల్ మీడియా ద్వారా అభిమానులకు నిరంతరం టచ్ లో ఉంచేలా చూస్తుంది. మాల్తీతో పీసీ ఉంది? అంటే ఇద్దరు ఎంచక్కా ఆట పాటలతో టైంపాస్ చేస్తుంటారు. ఇక బయటకు వెళ్లాల్సి వస్తే ఎక్కువగా ప్రిపర్ చేసేది బీచ్ అందాల్నే. తాజాగా మరోసారి బీచ్ లో ప్రియాంక- మాల్తీ కనిపించారు. ఇదిగో ఇక్కడిలో కుమార్తెను చంకనేసుకుని బీచ్ లో సేద తీరుతుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.